# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ గుర్తింపు పొందినది)

## విద్యాత్మక సమాచార సంపుటి : 2015-16

# POTTI SREERAMULU TELUGU UNIVERSITY

**(Accredited by National Assessment and Accreditation Council)**

## P R O S P E C T U S : 2015-16


**లలితకళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్- 500 004.**

ఫోన్స్ : 040-23230435, 040-23230641, ఫ్యాక్స్ : 040-23236045

## ముఖ్యమైన తేదీలు

పూర్తి చేసిన దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 31.8.2015

ప్రవేశ పరీక్షలు : 7.9.2015 నుంచి 10.09.2015 వరకు

**గమనిక:** ప్రవేశ పరీక్షల హాల్‌టిక్కెట్లు 03-09-2015 న విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.teluguuniversity.ac.in లో పెట్టడం జరుగుతుంది. విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరుకావలసి ఉంటుంది. **హాల్ టిక్కెట్లు పోస్టు ద్వారా పంపబడవు.**

## పరీక్షాకేంద్రాలు

హైదరాబాద్ ప్రధాన ప్రాంగణంలో నిర్వహించే వివిధ కోర్సులకు హైదరాబాద్‌లో, వరంగల్ ప్రాంగణంలో నిర్వహించే పిహెచ్.డి. కోర్సుకు వరంగల్‌లో ప్రవేశ పరీక్షలు జరుగుతాయి.

# ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

ఉపాధ్యక్షులు ఐ/సి

**ఆచార్య కె. తోమాసయ్య**

రిజిస్ట్రార్

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | పరిచయం | 1 |
| 2. | విశ్వవిద్యాలయ లక్ష్యాలు | 2 |
| 3. | ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ | 3 |
| 4. | పీఠాలు, శాఖలు, కేంద్రాలు, అధ్యాపక వర్గం | 4 |
| 5. | అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అధ్యాపక సిబ్బంది | 8 |
| 6. | పీఠాలు , శాఖల వారీగా కోర్సుల వివరాలు | 9 |
| 7. | కోర్సుల కాలవ్యవధి, సీట్లు, అర్హతల వివరాలు | 12 |
| 8. | ప్రవేశ పద్ధతి | 18 |
| 9. | పిహెచ్.డి. కోర్సుల సీట్లు–నిబంధనలు | 19 |
| 10. | దరఖాస్తు చేసుకునే పద్ధతి | 31 |
| 11. | ఫీజుల వివరాలు | 33 |
| 12. | హాజరు శాతం | 37 |
| 13. | ఉత్తీర్ణతా శ్రేణుల వివరాలు | 37 |
| 14. | నిలుపుదల (డిటెన్షన్) | 37 |
| 15. | మెరుగుదల (ఇంప్రూవ్‌మెంట్) | 38 |
| 16. | వేధించడం (ర్యాగింగ్) | 38 |
| 17. | పునఃప్రవేశం (రీ–అడ్మిషన్) | 38 |
| 18. | రిజర్వేషన్లు | 39 |
| 19. | అదనపు సీట్లు – ప్రవాసాంధ్రులకు సీట్ల కేటాయింపు | 39 |
| 20. | ఉపకార వేతనాలు | 40 |
| 21. | విద్యార్థి వసతి గృహాలు | 41 |
| 22. | విశ్వవిద్యాలయ గ్రంథాలయం | 42 |
| | దరఖాస్తు ఫారం | |

# విద్యాత్మక కాల పట్టిక

# ACADEMIC CALENDER

| | | |
|---|---|---|
| 1. | Re-opening of all Schools & Centres | 16-06-2015 |
| 2. | Commencement of Classes for / M.A./M.C.J./M.P.A. Final Year, BFA II, III & IV year Courses | 01.07-2015 |
| 3. | Last Date for payment of tution fee for M.A./ M.C.J./ M.P.A. Final Year, B.F.A. II, III & IV year courses | 31.07.2015 |
| | With Late Fee | 11-08-2015 |
| 4. | Commencement of Classes for I Year / I Semester Courses | 30-09-2015 |
| 5. | I Short- Term Holidays | 19-10-2015 To 23-10-2015 |
| 6. | Last date for payment of I Semester Exam Fee | 25-11-2015 |
| 7. | II Short – Term Holidays | 24-12-2015 To 03-01-2016 |
| 8. | Commencement of Classes for II & IV Semester | 04-01-2016 |
| 9 | I Semester Exams | 06-01-2016 onwards |
| 10. | Last date for payment of II Semester & Annual Examination Fee | 22-03-2016 |
| 11. | Last date of Instruction | 23-04-2016 |
| 12. | II / IV Semester Exams | 02-05-2016 onwards |
| 13. | Summer Vacation | 08-05-2016 To 19-06-2016 |

***గమనిక:*** అవసరమైన పక్షంలో సెలవులు రద్దుపరచి తరగతులు నిర్వహించడం జరుగుతుంది

# 1. పరిచయం

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాదేశిక భాషల అభివృద్ధిపట్ల దృష్టి సారించాయి. 1985 డిశంబర్ 2 న దేశంలోనే రెండవ భాషా విశ్వవిద్యాలయంగా తెలుగు విశ్వవిద్యాలయ స్థాపన జరిగింది. బోధన, పరిశోధన, ప్రచురణ, విస్తరణసేవ వంటి కార్యక్రమాల ద్వారా తెలుగు భాషని, సాహిత్యాన్ని, సంస్కృతిని, చరిత్రని పరిరక్షించుకోవడం, అభివృద్ధిపరచుకోవడం, వ్యాపింపచేయడం ధ్యేయంగా ఈ విశ్వవిద్యాలయం ఏర్పడింది. తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి రంగాల్లో విశ్వవిద్యాలయం ఉన్నతస్థాయి పరిశోధన కేంద్రంగా పనిచేయడం, తెలుగును ఆధునిక విజ్ఞాన భాషగాను, బోధన భాషగానూ అభివృద్ధిపరచడం వంటివి ఈ విశ్వవిద్యాలయం ఏర్పరచుకున్న కొన్ని ముఖ్యలక్ష్యాలు. ఈ విశ్వవిద్యాలయం సుమారు 30 సబ్జెక్టులలో 48 సర్టిఫికెట్, డిప్లొమా, గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, రీసెర్చి కోర్సులను అందిస్తున్నది.

దేశంలోని విశ్వవిద్యాలయాలను, కళాశాలలను మదింపు చేసే నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ సభ్యుల బృందం మే 2013 లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఇక్కడి విద్యాత్మక, పరిపాలనాపరమైన కార్యక్రమాలను మదింపుచేసి జూలై 2013 లో విశ్వవిద్యాలయానికి **'బి'** గ్రేడును ప్రకటించింది.

నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ సభ్యుల సూచనలమేరకు ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుత విద్యావిధానంలో ఉన్న 'ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్' (సిబిసిఎస్) ను 2014-15 విద్యాసంవత్సరం నుంచి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అమలుపరుస్తున్నది. ఈ విధానంలో తనకు అభిరుచి ఉన్న, తన అభివృద్ధికి తోడ్పడతాయనుకునే కోర్సులను ఎంచుకునే స్వేచ్ఛ విద్యార్థికి ఉంటుంది. విద్యార్థి తాను చేరిన సబ్జక్టులోని కోర్సులనే కాకుండా ఇతర శాఖలవారు అందిస్తున్న సబ్జక్టులలోని కోర్సులను కూడా పరిమిత సంఖ్యలో చేసే అవకాశం సి.బి.సి.ఎస్.లో ఉంటుంది. ఈ పద్ధతిలో విద్యార్థి చేసిన కోర్సులకు ప్రపంచంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లో గుర్తింపు పెరుగుతుంది.

విశ్వవిద్యాలయ పరిపాలనలో పారదర్శకతను పెంచడంకోసం అలాగే పనులను సులువుగా, శీఘ్రంగా చెయ్యడంకోసం ముఖ్యవిభాగాలైన ఆర్థిక, పరిపాలన, విద్యాత్మక, పరీక్షలు, దూరవిద్య వంటి వాటిని కంప్యూటరైజ్ చేసే దిశగా విశ్వవిద్యాలయం చర్యలు చేపట్టింది.

విశ్వవిద్యాలయంలో రెగ్యులర్, సాయంకాలం కోర్సులు, దూరవిద్య కోర్సులు ఉన్నాయి. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, లలిత కళలు, జ్యోతిషం, పత్రికా రచన తదితర రంగాల పట్ల ఆసక్తితో 2015-16 విద్యా సంవత్సరంలో వివిధ కోర్సులలో చేరదలచుకున్న విద్యార్థులకు విశ్వవిద్యాలయం స్వాగతం పలుకుతోంది.

# 2. విశ్వవిద్యాలయ లక్ష్యాలు

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు వంటి అంశాల సర్వతోముఖాభివృద్ధికోసం కింది లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు నిరంతరం కృషి సల్పుతున్నది.

1. తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి రంగాల్లో విశ్వవిద్యాలయం ఉన్నత స్థాయి పరిశోధన కేంద్రంగా పనిచేయడం

2. తెలుగు భాషా సాహిత్య చరిత్ర, సంస్కృతులనూ, అందుకు సంబంధించిన విషయాలనూ అధ్యయనం చేయదలచిన భారతదేశంలోని వారికి, విదేశాల్లోని వారికి శిక్షణ ఇవ్వడం

3. కళ, సంస్కృతి, సంగీతం, నాటకం, చిత్రలేఖనం, శిల్పకళ, జానపద విజ్ఞానం, జానపద కళలు, జ్యోతిషం, పురావస్తు శాస్త్రం, సాహిత్యం, వ్యాకరణం, భాషా శాస్త్రం, చరిత్ర, మతం, వేదాంతం, వైద్యం, ఇంజనీరింగు, విజ్ఞాన శాస్త్రాలు, హస్తకళలు మొదలైన వాటిల్లో ఉన్నత అధ్యయనానికీ, పరిశోధనకూ వీలు కల్పించడం

4. విశ్వవిద్యాలయ లక్ష్యాలకు అనుగుణమైన అవసరాల ప్రకారం తెలుగు పుస్తకాలను ఇతర భాషల్లోకి అనువదించడం, ఇతర భాషల్లోని పుస్తకాలను తెలుగులోకి అనువదించడం

5. తెలుగుభాషకు, సంస్కృతికి, చరిత్రకు సంబంధించిన శిలాశాసనాలను అన్వేషించడం, వాటిని సంకలనం చేయడం, పరిశోధన ఆధారంగా వెల్లడైన అంశాలతో వాటిని ప్రచురించడం

6. తెలుగు రాష్ట్రాలలో తెలుగు మాట్లాడేవారు, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో నివసిస్తూ తెలుగు మాట్లాడేవారు, పరిశ్రమలు, ఇతర వృత్తులకు సంబంధించి ఉపయోగించే తెలుగు మాటలు, నుడికారం, వ్యావహారిక పదజాలం, కొత్తగా ఎప్పటికప్పుడు రూపొందే పదాలను సంకలనం చేయడం, ప్రచురించడం

7. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ప్రాచీన తెలుగు సాహిత్యంపై పరిశోధనలకు వీలు కల్పించడం

8. తెలుగును ఆధునిక విజ్ఞాన భాషగానూ, బోధన భాషగానూ అభివృద్ధి పరచడం. భాషాభివృద్ధి గురించిన పరిశోధనకు సదుపాయాలు కలుగచేయడం, కార్యవిధానాలను నిర్ణయించడం, అందుకు తగిన పద్ధతులను రూపొందించడం.

# 3. ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్

దేశంలోని విశ్వవిద్యాలయాలను, కళాశాలలను మదింపుచేసే నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ సూచనలమేరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2014-15 విద్యాసంవత్సరం నుంచి ఎం.ఎ., ఎం.పి.ఎ., ఎం.సి.జె. ప్రోగ్రామ్‌లలో ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్‌ను అమలు పరుస్తున్నది.

ఈ విధానం ద్వారా తనకు ఆసక్తి, అభిరుచి ఉన్న కోర్సులను, తన అభివృద్ధికి అవకాశం ఉంటుందని భావించే కోర్సులను ఎంపిక చేసుకొనే స్వేచ్ఛ విద్యార్థికి కల్పించడం జరుగుతుంది. విద్యార్థి తాను చేరిన సబ్జక్టునుంచి మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయంలోని ఇతర శాఖలు అందించే సబ్జక్టులనుంచి కూడా కొన్ని కోర్సులను ఎంచుకోవచ్చు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే ఎం.ఎ., ఎం.పి.ఎ., ఎం.సి.జె. ప్రోగ్రామ్‌లలో ప్రవేశపెట్టిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ కింది విధంగా ఉంటుంది.

1. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి అభ్యసిస్తున్న సబ్జక్టుకు సంబంధించిన ప్రోగ్రామ్‌నుంచి 5 కోర్సులు, ఇతర సబ్జక్టులనుంచి 1 కోర్సు కలిపి మొత్తం 6 కోర్సులను చదవవలసి ఉంటుంది.
2. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి ప్రవేశం పొందిన ప్రోగ్రామ్‌లో ఆయా శాఖలు 6 కోర్సులను బోధించడం జరుగుతుంది. మొదటి 4 కోర్సులు విద్యార్థులందరూ తప్పనిసరిగా తీసుకోవలసి ఉంటుంది. శాఖ అందిస్తున్న 5, 6 కోర్సుల నుంచి ఏదైనా ఒక కోర్సును తన అభిరుచి మేరకు ఎంచుకొనే అవకాశం విద్యార్థికి ఉంటుంది. అంటే మొత్తంగా తన సబ్జక్టులో విద్యార్థి ఒక సెమిస్టర్‌లో 5 కోర్సులు చేయవలసి ఉంటుంది.
3. 6 వ కోర్సు తన సబ్జక్టుకు సంబంధించి కాకుండా ఇతర శాఖలు అందించే ఏదైనా కోర్సును విద్యార్థి తీసుకోవలసి ఉంటుంది.
4. ఈ విద్యాసంవత్సరంలో ఎం.ఎ., ఎం.పి.ఎ., ఎం.సి.జె. ప్రోగ్రామ్‌లలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులందరూ మొదటి సెమిస్టర్‌లో 6 వ కోర్సుగా కంప్యూటర్ సెల్ ద్వారా అందించే 'కంప్యూటర్ అప్లికేషన్స్' కోర్సును, రెండవ సెమిస్టర్‌లో 6 వ కోర్సుగా భాషలు అనువాద అధ్యయన కేంద్రం ద్వారా అందించే 'కమ్యూనికేషన్ స్కిల్స్' కోర్సును తీసుకోవలసి ఉంటుంది.
5. మూడవ, నాల్గవ సెమిస్టర్లలో ఇతర శాఖలు అందించే ఓపెన్ ఎలక్టివ్ కోర్సులలో ఏదైనా ఒక కోర్సును విద్యార్థులు 6 వ కోర్సుగా ఎంపిక చేసుకోవలసి ఉంటుంది
6. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి 4 క్రెడిట్‌లవి మూడు కోర్సులు, 3 క్రెడిట్‌లవి రెండు కోర్సులు, రెండు క్రెడిట్‌లది ఒక కోర్సు కలిపి మొత్తం 20 క్రెడిట్‌లు సంపాదించుకోవలసి ఉంటుంది.

# 4. పీఠాలు, శాఖలు, కేంద్రాలు, అధ్యాపక వర్గం

## హైదరాబాద్ ప్రాంగణం

### భాషాభివృద్ధి పీఠం

**పీఠాధిపతి ఐ/సి : డా॥ జి.ఎస్. గేబ్రియల్** — **అసోసియేట్ ప్రొఫెసర్**

**నిఘంటు నిర్మాణ శాఖ**

డా॥ వై. రెడ్డి శ్యామల, ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి., పి.జి. డిప్లొమా ఇన్ అప్లైడ్ లింగ్విస్టిక్స్ — అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

**భాషా శాస్త్ర శాఖ**

డా॥ జి.యస్. గేబ్రియల్, ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. — అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

డా॥ కె. తోమాసయ్య, ఎం.ఎ., పిహెచ్.డి. — ప్రొఫెసర్ (ప్రస్తుతం రిజిస్ట్రార్‌గా ఉన్నారు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు, ఎం.ఎ., ఎం.ఫిల్. — అసిస్టెంట్ ప్రొఫెసర్

### లలిత కళాపీఠం

**పీఠాధిపతి : డా॥ తలారి జయామనోహర్** — **ప్రొఫెసర్**

**సంగీత శాఖ**

డా॥ ఎస్. ఉమాదేవి, ఎం.ఎ., పిహెచ్.డి. — అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

డా॥ బి. రాధ, ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. — అసిస్టెంట్ ప్రొఫెసర్

శ్రీ ఓ. విజయ్, ఎం.ఎ., ఎం.ఫిల్. — అసిస్టెంట్ ప్రొఫెసర్

డా॥ వి.టి.ఎన్. నీత, ఎం.ఎ., బి.ఇడి, పిహెచ్.డి. — ప్రాజెక్టు అసిస్టెంట్

శ్రీమతి ఎం. పద్మ, ఎం.ఎ. — ప్రాజెక్టు అసిస్టెంట్

డా॥ ఎస్.కె. వెంకటాచార్యులు, ఎం.ఎ., పిహెచ్.డి. — ఇన్‌స్ట్రక్టర్ – తాత్కాలికం

**నృత్యశాఖ**

డా॥ వనజా ఉదయ్, ఎం.ఎ., పిహెచ్.డి. — అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

| | |
|---|---|
| శ్రీ బి. సేతురామ్, ఎం.ఎ. | అసోసియేట్ ప్రొఫెసర్ |
| డా॥ పి. అలేఖ్య, ఎం.ఎ., పిహెచ్.డి. | అసోసియేట్ ప్రొఫెసర్ |
| డా॥ కె. రత్నశ్రీ, ఎం.ఎ., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్ |
| శ్రీ ఎన్. లింగయ్య, ఎం.ఎ., ఎం.ఎ. | ప్రాజెక్ట్ అసిస్టెంట్ |
| శ్రీ విజయ్‌పాల్ పాత్‌లోత్, ఎం.ఎ., ఎం.బి.ఎ., ఎం.ఫిల్. | ప్రాజెక్ట్ అసిస్టెంట్ |
| శ్రీమతి ఎ. శారదారెడ్డి | ఇన్‌స్ట్రక్టర్ – తాత్కాలికం |
| డా॥ ఆర్. సుధాకర్, ఎం.ఎ., పిహెచ్.డి. | ఇన్‌స్ట్రక్టర్ – తాత్కాలికం |
| శ్రీ బి. రామారావు, ఎం.ఎ. | ఇన్‌స్ట్రక్టర్ – తాత్కాలికం |

**రంగస్థల కళల శాఖ**

| | |
|---|---|
| డా. బిహెచ్. పద్మప్రియ, ఎం.పి.ఎ. | అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి |
| డా॥ పెద్ది రామారావు, ఎం.పి.ఎ., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్ (లీవ్‌లో ఉన్నారు) |
| డా॥ కె. హనుమంతరావు, ఎం.ఎ., ఎం.సి.జె., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్ |
| శ్రీ ఎం. గోపాలకృష్ణ | ఇన్‌స్ట్రక్టర్ – తాత్కాలికం |
| శ్రీమతి బండ్లమూడి కళ్యాణి, ఎం.ఎ., ఎం.ఎ. | ఇన్‌స్ట్రక్టర్ – తాత్కాలికం |

**జానపద కళల శాఖ**

| | |
|---|---|
| డా॥ తలారి జయామనోహర్, ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి., పి.జి.డి.టి. | ప్రొఫెసర్, శాఖాధిపతి |
| శ్రీ కె. సూర్య భగవంతరావు | ఇన్‌స్ట్రక్టర్ – తాత్కాలికం |

**శిల్పం–చిత్రలేఖనం శాఖ**

| | |
|---|---|
| శ్రీ ఎం. వెంకటేశం, ఎం.ఎఫ్.ఎ. | అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి |
| శ్రీ కె. శ్రీనివాసాచారి, ఎం.ఎఫ్.ఎ. | అసిస్టెంట్ ప్రొఫెసర్ |
| డా॥ బి.యస్. రోహిణి అయ్యంగార్, ఎం.ఎఫ్.ఎ., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్ |

**తెలుగు సాహిత్య శాఖ**

| | |
|---|---|
| డా॥ ఎం. గీతావాణి, ఎం.ఎ., ఎం.ఇడి., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి |

**సంస్కృతి, పర్యాటక శాఖ**

------

## సామాజిక తదితర శాస్త్రాల పీఠం

**పీఠాధిపతి : డా॥ సి.వి.బి. సుబ్రహ్మణ్యం** ప్రొఫెసర్

**కమ్యూనికేషన్, జర్నలిజం శాఖ**

డా॥ వి. సత్తిరెడ్డి, ఎం.కాం., ఎం.సి.జె., పిహెచ్.డి. ప్రొఫెసర్, శాఖాధిపతి

డా॥ కె. సుధీర్ కుమార్, ఎం.సి.జె., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్

**జ్యోతిష – వాస్తు శాఖ**

డా॥ నూనె వెంకటయ్య, ఎం.ఎ., ఎం.ఎ., బి.ఇడి., ఎం.ఫిల్, పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

డా॥ సి.వి.బి. సుబ్రహ్మణ్యం, ఎం.ఎ., ఎం.ఎ., పిహెచ్.డి. ప్రొఫెసర్

## తులనాత్మక అధ్యయన కేంద్రం

డా॥ కె. సంజీవరావు, ఎం.ఎ., పిహెచ్.డి., పిహెచ్.డి. ప్రొఫెసర్, డైరెక్టర్ ఐ/సి

డా॥ సి. మృణాళిని, ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. ప్రొఫెసర్

## భాషలు - అనువాద అధ్యయన కేంద్రం

డా॥ ప్రీతి ఆర్. కుమార్, ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి., ఎం.ఇడి. ప్రొఫెసర్, డైరెక్టర్ ఐ/సి

## మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం

డా॥ డి. మునిరత్నం నాయుడు, ఎం.ఎ.,బి.ఇడి.,ఎం.ఫిల్.,పిహెచ్.డి. ప్రొఫెసర్, డైరెక్టర్ ఐ/సి

## కొమర్రాజు వెంకట లక్ష్మణరావు విజ్ఞాన సర్వస్వ కేంద్రం

డా॥ సి. మృణాళిని, ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. ప్రొఫెసర్, డైరెక్టర్ ఐ/సి

## దూరవిద్యా కేంద్రం

డా॥ ఎం. గీతావాణి, ఎం.ఎ., ఎం.ఇడి., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్, డైరెక్టర్ ఐ/సి

## ప్రచురణల విభాగం

డా॥ వి. నిరీక్షణబాబు, ఎం.ఎ., ఎం.ఎల్.ఐ.ఎస్‌సి., పిహెచ్.డి. ,ఎం.సి.జె., పి.జి.డి.ఎ.ఇడి. ప్రొఫెసర్, డైరెక్టర్ ఐ/సి

## గ్రంథాలయం

డా॥ సి. మురళీ కృష్ణ, ఎం.కాం., ఎం.ఎల్.ఐ.ఎస్‌సి., ఎం.ఫిల్., పిహెచ్.డి. ప్రొఫెసర్, లైబ్రేరియన్ ఐ/సి

డా॥ పి. మల్లికార్జునరావు, ఎం.ఎ., ఎం.ఎల్.ఐ.ఎస్‌సి., పిహెచ్.డి., పి.జి.డి.ఎల్.ఎ.ఎన్. ఇన్ఫర్మేషన్ సైంటిస్ట్

## తరతరాల తెలుగుజాతి మ్యూజియం

------

# పోతన ప్రాంగణం – వరంగల్లు

## జానపద గిరిజన విజ్ఞాన పీఠం

**పీఠాధిపతి : డా॥ భట్టు రమేష్** **ప్రొఫెసర్**

### జానపద విజ్ఞాన అధ్యయన శాఖ

డా॥ గడ్డం వెంకన్న, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

### గిరిజన అధ్యయన శాఖ

డా॥ భట్టు రమేష్, ఎం.ఎ., పిహెచ్.డి. ప్రొఫెసర్, శాఖాధిపతి

# 5. అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అధ్యాపక సిబ్బంది

| | | |
|---|---|---|
| 1. | పరీక్షల నియంత్రణాధికారి | : డా॥ వై. రెడ్డి శ్యామల |
| 2. | అధ్యక్షులు, మహిళా గ్రీవెన్స్ సెల్ & డైరెక్టర్ మహిళా అధ్యయన కేంద్రం | : డా॥ అలేఖ్య పుంజాల |
| 3. | డైరెక్టర్, ఎస్.సి, ఎస్.టి. సెల్ | : ఆచార్య తలారి జయామనోహర్ |
| 4. | నోడల్ ఆఫీసర్, స్టాటిస్టికల్ సెల్; కో ఆర్డినేటర్, కంప్యూటర్ సెల్ | : డా॥ కె. సుధీర్‌కుమార్ |
| 5. | ఛీఫ్ వార్డెన్, యూనివర్సిటీ హాస్టల్స్; కో ఆర్డినేటర్, నెట్ పరీక్షలు | : డా॥ జి.ఎస్. గేబ్రియల్ |
| 6. | వార్డెన్, త్రివేణి హాస్టల్ | : శ్రీ ఓ. విజయ్ |
| 7. | వార్డెన్, బాచుపల్లి హాస్టల్ | : శ్రీ ఎం. వెంకటేశం |
| 8. | సంచాలకులు, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్;<br>కో–ఆర్డినేటర్, యు.జి.సి. సెల్ | : ఆచార్య సి. మృణాళిని |
| 9. | కన్వీనర్, డాక్టర్ బోయి భీమన్న సాహిత్య పీఠం | : ఆచార్య కె. సంజీవరావు |
| 10. | కో ఆర్డినేటర్, జాతీయ సేవాపథకం | : డా॥ కె.హనుమంతరావు |
| 11. | ప్రోగ్రామ్ ఆఫీసర్, జాతీయ సేవాపథకం | : శ్రీ ఓ. విజయ్ |
| 12. | విద్యార్థుల సంక్షేమాధికారి | : శ్రీ ఎన్. లింగయ్య |
| 13. | కోఆర్డినేటర్, రెమెడియల్ కోచింగ్ | : డా. విజయపాల్ పాత్‌లోత్ |
| 14. | ఇన్‌ఛార్జి, చిత్రవాణి; ఇంచార్జ్, ఆడియో రికార్డింగ్ & డాక్యుమెంటేషన్ విభాగం | : శ్రీ కె. శ్రీనివాసాచారి |

# 6. పీఠాలు, శాఖల వారీగా కోర్సుల వివరాలు

## హైదరాబాదు ప్రాంగణం

### భాషాభివృద్ధి పీఠం

**భాషా శాస్త్ర శాఖ**

1. ఎం.ఎ. అనువర్తిత భాషాశాస్త్రం
2. పి.జి. డిప్లొమ–తెలుగు భాషాబోధన, భాషాశాస్త్రం
2. పిహెచ్.డి. భాషా శాస్త్రం

### లలితకళా పీఠం

**సంగీత శాఖ**

1. ఎం.ఎ. – కర్ణాటక సంగీతం (గాత్రం/మృదంగం, వీణ, వయోలిన్)
2. కళాప్రవేశిక – కర్ణాటక సంగీతం (గాత్రం/మృదంగం/వీణ/వయోలిన్/వేణువు/నాదస్వరం/డోలు)
3. కళాప్రవేశిక – భక్తి సంగీతం
4. డిప్లొమా – లలిత సంగీతం
5. డిప్లొమా – హరికథ
6. ప్రాథమిక – మనోధర్మ సంగీతం (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు)
7. ప్రవీణ – మనోధర్మ సంగీతం (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు)

**రంగస్థల కళల శాఖ**

1. ఎం.పి.ఎ. – రంగస్థల కళలు
2. పిహెచ్.డి – రంగస్థల కళలు
3. డిప్లొమా – మిమిక్రీ
4. డిప్లొమా – పద్యనాటకం
5. పి.జి. డిప్లొమా – రంగస్థల కళలు
6. పి.జి. డిప్లొమా – ఫిల్మ్ డైరెక్షన్ (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు)

**శిల్పం – చిత్ర లేఖనం శాఖ**

1. బి.ఎఫ్.ఎ. – శిల్పం/చిత్రలేఖనం/ప్రింట్ మేకింగ్

### నృత్య శాఖ

1. ఎం.పి.ఎ – కూచిపూడి నృత్యం / ఆంధ్ర నాట్యం
2. పిహెచ్.డి. – నృత్యం
3. డిప్లొమా–కూచిపూడి/ఆంధ్ర నాట్యం
4. డిప్లొమా – యక్షగానం
5. డిప్లొమా – సాత్త్వికాభినయం
6. కళాప్రవేశిక – కూచిపూడి నృత్యం

### జానపద కళల శాఖ

1. ఎం.పి.ఎ. – జానపద కళలు
2. పి.జి. డిప్లొమా – జానపద సంగీతం
3. పి.జి. డిప్లొమా – జానపద నృత్యం
4. పి.జి. డిప్లొమా – జానపద వాద్యం
5. డిప్లొమా – బుర్రకథ
6. సర్టిఫికెట్ – జానపద సంగీతం
7. సర్టిఫికెట్ – జానపద నృత్యం
8. సర్టిఫికెట్ – జానపద వాద్యం
9. సర్టిఫికెట్ – ఇంద్రజాలం (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు)

### సాంస్కృతిక, పర్యాటక శాఖ

1. పి.జి. డిప్లొమా – ట్రావెల్ అండ్ టూరిజం

### తెలుగు సాహిత్య శాఖ

1. ఎం.ఏ. – తెలుగు
2. పిహెచ్.డి. – తెలుగు

## సామాజిక తదితర శాస్త్రాల పీఠం

### కమ్యూనికేషన్, జర్నలిజం శాఖ

1.ఎం.సి.జె. (2 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సు)

**జ్యోతిషం, వాస్తు శాఖ**

1. ఎం.ఎ. జ్యోతిషం
2. పిహెచ్. డి – జ్యోతిషం
3. పి.జి. డిప్లొమా – కంప్యూటర్ ప్రోగ్రామింగ్ విత్ ఆస్ట్రాలజీ (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు)
4. పి.జి. డిప్లొమా – జ్యోతిర్వైద్యం
5. పి.జి. డిప్లొమా – జ్యోతిర్వాస్తు– ఆధునిక నిర్మాణ శిల్పం (ఆర్కిటెక్చర్)
6. పి.జి. డిప్లొమా – ముహూర్త విజ్ఞానం
7. డిప్లొమా – జ్యోతిషం
8. సర్టిఫికెట్ – జ్యోతిషం

### తులనాత్మక అధ్యయన కేంద్రం

1. పిహెచ్.డి. – తులనాత్మక సాహిత్యం

## పోతన ప్రాంగణం – వరంగల్లు

### జానపద గిరిజన విజ్ఞాన పీఠం

**జానపద విజ్ఞాన అధ్యయన శాఖ** } పిహెచ్.డి. జానపద గిరిజన విజ్ఞానం
**గిరిజన అధ్యయన శాఖ** }

**రాణీ రుద్రమదేవి పేరిణి కేంద్రం** పేరిణి నృత్య విశారద

# 7. పి.జి., పి.జి.డిప్లొమ, డిప్లొమ, సర్టిఫికెట్, కళాప్రవేశిక కోర్సుల కాలవ్యవధి, సీట్లు, అర్హతల వివరాలు

| కోర్సు | కాలవ్యవధి | సీట్లు | ప్రవేశార్హతలు |
|---|---|---|---|

## హైదరాబాదు ప్రాంగణం

| | | | |
|---|---|---|---|
| **బి.ఎఫ్.ఎ.**<br>శిల్పం –చిత్రలేఖనం<br>ప్రింట్ మేకింగ్ | 4 సంవత్సరాలు<br>8 సెమిస్టర్లు | 25 | 1. 2013 మార్చిలో గానీ, ఆ తరువాత గానీ ఇంటర్మీడియట్ పాసై ఉండాలి<br>***లేదా***<br>2. దేవాదాయ శిల్పకళలో నాలుగు సంవత్సరాల డిప్లొమా కోర్సు పూర్తి చేసి ఉండాలి |
| **ఎం.సి.జె.**<br>(ఇంటిగ్రేటెడ్ కోర్సు) | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బి. ఎ./బి.కాం./బి.ఎస్‌సి./బి.ఎఫ్.ఎ డిగ్రీ పాసై ఉండాలి. |
| **ఎం.ఎ. అనువర్తిత భాషాశాస్త్రం** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి తెలుగు రెండవ భాషగా బి.ఎ./ బి.కాం/బి.యస్‌సి. డిగ్రీ పాసై ఉండాలి. |
| **ఎం.ఎ. కర్ణాటక సంగీతం**<br>(గాత్రం–మృదంగం – వీణ, వయోలిన్) | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కర్ణాటక సంగీతంలో డిగ్రీ పాసై ఉండాలి.<br>***లేదా***<br>2. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండి<br>అ. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంగీతంలో (సంబంధిత విషయంలో) డిప్లొమా ఉండాలి.<br>***లేదా***<br>ఆ. సంగీతంలో (సంబంధిత విషయంలో) ఆకాశవాణి 'బి' గ్రేడ్ ఆర్టిస్టు అయి ఉండాలి. |

| | | | |
|---|---|---|---|
| **ఎం.పి.ఎ. నృత్యం**<br>(కూచిపూడి/ఆంధ్ర నాట్యం) | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి నృత్యంలో డిగ్రీ ఉండాలి.<br>***లేదా***<br>2. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బి.ఎ./బి.కాం/ బి.యస్‌సి/ బి.ఎఫ్.ఎ., డిగ్రీతో పాటు<br>అ. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి కూచిపూడి నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. ***లేదా***<br>ఆ. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రసిద్ధ నాట్య సంస్థలలో 5 సం.ల ప్రదర్శనానుభవం కలిగి ఉన్నట్లు సర్టిఫికెట్ ఉండాలి. ***లేదా***<br>ఇ. సంబంధిత విషయంలో దూరదర్శన్ 'బి' గ్రేడ్ ఆర్టిస్ట్ అయి ఉండాలి. |
| **ఎం.పి.ఎ**<br>జానపద కళలు | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | 1.గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి జానపద కళలలో బి.ఎ. డిగ్రీ పాసై ఉండాలి.<br>లేదా<br>2. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి తెలుగు రెండవ భాషగా బి.ఎ./ బి.కాం/ బి.యస్‌సి/బి.ఎఫ్.ఎ./బి. ఎ. (లాంగ్వేజస్) డిగ్రీతో పాటు<br>అ. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల నుంచి జానపద కళలు, రంగస్థల కళలు, సంగీతం, నృత్యాలలో డిప్లొమా/ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. ***లేదా***<br>ఆ. జానపద సంగీతం/నృత్యాలకు సంబంధించి రేడియో/దూరదర్శన్ కార్యక్రమాల్లో పాల్గొన్న సర్టిఫికెట్ ఉండాలి. |
| **ఎం.పి.ఎ.**<br>**రంగస్థల కళలు** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి రంగస్థల కళల్లో బి.ఎ. డిగ్రీ పాసై ఉండాలి.<br>***లేదా***<br>2. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బి.ఎ./బి.కాం/బి.యస్‌సి/బి.ఎఫ్.ఎ. డిగ్రీతో పాటు |

| | | | |
|---|---|---|---|
| | | | అ. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రసిద్ధ నాట్య, నాటక కళా సంస్థలలో 5 సం.ల అనుభవం ఉన్నట్లు సర్టిఫికెట్ ఉండాలి. ***లేదా***<br>ఆ. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి రంగస్థలకళల్లో ఒక సంవత్సర కాలపరిమితికి తక్కువకాని డిప్లొమా కలిగి ఉండాలి. ***లేదా***<br>ఇ. సంబంధిత విషయంలో ఆకాశవాణి 'బి' గ్రేడ్ ఆర్టిస్టు అయి ఉండాలి. ***లేదా***<br>ఈ.దూరదర్శన్‌లో రంగస్థల కళల కార్యక్రమాలలో పాల్గొంటూ 5 సం. అనుభవం కలిగి ఉన్నట్లు సర్టిఫికేట్ ఉండాలి. |
| **ఎం.ఎ. తెలుగు** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి మొదటి, రెండవ సంవత్సరాలలో తెలుగు రెండవ భాషగా బి. ఏ./బి.కాం./బి.యస్‌సి. డిగ్రీ లేదా తెలుగు ఆప్షనల్‌గా డిగ్రీ పాసై ఉండాలి. |

**<u>సాయంకాలం కోర్సులు</u>**

| | | | |
|---|---|---|---|
| **ఎం.ఎ. జ్యోతిషం** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బి.ఎ./బి.కాం./బి.యస్‌సి. డిగ్రీ పాసై ఉండాలి. |

**పి.జి. డిప్లొమా కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| **ట్రావెల్ అండ్ టూరిజం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **రంగస్థల కళలు** | 1 సంవత్సరం | 12 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి.<br>2. రంగస్థల కళల్లో అభినివేశం లేదా టెలివిజన్ ఎపిసోడ్స్‌లో నటించినట్లు ఆయా దర్శకుల నుంచి సర్టిఫికెట్ పొంది ఉండాలి. |
| **ఫిల్మ్ డైరెక్షన్**<br>(సెల్ఫ్ ఫైనాన్స్) | 1 సంవత్సరం | 25 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |

| | | | |
|---|---|---|---|
| **జ్యోతిర్వాస్తు, ఆధునిక నిర్మాణ శిల్పం** (ఆర్కిటెక్చర్), **ఇంటీరియర్ డెకరేషన్** | 1 సంవత్సరం | 30 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. (జ్యోతిషంలో సర్టిఫికెట్ ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది.) |
| **జ్యోతిర్వైద్యం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **ముహూర్త విజ్ఞానం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **కంప్యూటర్ ప్రోగ్రామింగ్ విత్ ఆస్ట్రాలజీ** (సెల్ఫ్ ఫైనాన్స్) | 2 సంవత్సరాలు | 12 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **జానపద సంగీతం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **జానపద నృత్యం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **జానపద వాద్యం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |

**డిప్లొమా కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| **జ్యోతిషం** | 1 సంవత్సరం | 40 | విశ్వవిద్యాలయం నిర్వహించే జ్యోతిషం సర్టిఫికెట్ కోర్సులో ఉత్తీర్ణత **లేదా** పదవ తరగతి ఉత్తీర్ణతతోపాటు విశ్వవిద్యాలయం నిర్వహించే సర్టిఫికెట్ కోర్సు స్థాయి సిలబస్‌గల అర్హత పరీక్షలో ఉత్తీర్ణత కలిగి ఉండాలి. |
| **లలితసంగీతం** | 2 సంవత్సరాలు | 20 | పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులై16-60 సం.ల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి. |
| **పద్యనాటకం** | 2 సంవత్సరాలు | 12 | పదవ తరగతి ఉత్తీర్ణులై 16-60 సం.ల. మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి. |

| | | | |
|---|---|---|---|
| **హరికథ** | 2 సంవత్సరాలు | 10 | 1. తెలుగు రాయడం, చదవడం తెలిసి, 18 సం.లు. నిండి ఉండాలి.<br>2. కనీసం రెండు హరికథలు చెప్పిన అనుభవం ఉండాలి. |
| **కూచిపూడి / ఆంధ్రనాట్యం** | 2 సంవత్సరాలు | 20 | కూచిపూడి / ఆంధ్రనాట్యం కోర్సులలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. |
| **సాత్త్వికాభినయం** | 1 సంవత్సరం | 20 | పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కూచిపూడి, ఆంధ్రనాట్యాల్లో సర్టిఫికెట్ కోర్సు పాసై ఉండాలి. (తరగతులు మధ్యాహ్నం 2 నుంచి సాయంకాలం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది.) |
| **బుర్రకథ** | 1 సంవత్సరం | 20 | పదవ తరగతి ఉత్తీర్ణులై 18 – 60 సం.ల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి. |
| **యక్షగానం** | 1 సంవత్సరం | 20 | నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. |
| **మిమిక్రీ** | 1 సంవత్సరం | 20 | పదవ తరగతి ఉత్తీర్ణులై తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానం కలిగి ఉండాలి. |

సర్టిఫికెట్ కోర్సులు

| | | | |
|---|---|---|---|
| **జ్యోతిషం** | 1 సంవత్సరం | 60 | ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. |
| **జానపద సంగీతం** | 6 నెలలు | 20 | తెలుగు చదవడం, రాయడం వచ్చి ఉండాలి. |
| **జానపద నృత్యం** | 6 నెలలు | 20 | తెలుగు చదవడం, రాయడం వచ్చి ఉండాలి. |
| **జానపద వాద్యం** | 6 నెలలు | 20 | తెలుగు చదవడం, రాయడం వచ్చి ఉండాలి. |
| **ఇంద్రజాలం** (సెల్ఫ్ ఫైనాన్స్) | 6 నెలలు | 20 | ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్ష పాసై ఉండాలి |

**కళాప్రవేశిక కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| **కర్ణాటక సంగీతం** (గాత్రం/మృదంగం/ వయొలిన్/వేణువు/ వీణ/నాదస్వరం/డోలు) | 1 సంవత్సరం | 40 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు కర్ణాటక సంగీతంలో అభిరుచి కలిగి ఉండాలి. |
| **భక్తి సంగీతం** | 1 సంవత్సరం | 20 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు సంగీతంలో అభిరుచి కలిగి ఉండాలి. |
| **కూచిపూడి నృత్యం** | 2 సంవత్సరాలు | 20 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు కూచిపూడి నృత్యంలో అభిరుచి కలిగి ఉండాలి. |

**ప్రాథమిక, ప్రవీణ కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| **ప్రాథమిక– మనోధర్మ సంగీతం** (సెల్ఫ్ ఫైనాన్స్) | 3 నెలలు | 20 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు సంగీతంలో అభిరుచి కలిగి ఉండాలి. |
| **ప్రవీణ – మనోధర్మ సంగీతం** (సెల్ఫ్ ఫైనాన్స్) | 3 నెలలు | 20 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు సంగీతంలో అభిరుచి కలిగి ఉండాలి. |

## జానపద గిరిజన విజ్ఞానపీఠం : వరంగల్

**రాణీ రుద్రమదేవి పేరిణి కేంద్రం**

| | | | |
|---|---|---|---|
| **పేరిణి నృత్య విశారద** | 2 సంవత్సరాలు పూర్తికాలిక కోర్సు | 20 | 12 సంవత్సరాలు నిండి 7వ తరగతి పాసైన బాలురు / యువకులు అర్హులు. |

# 8. ప్రవేశ పద్ధతి

1. పూర్తికాలిక (రెగ్యులర్) కోర్సులలో ప్రవేశం నిమిత్తం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రవేశ పరీక్షలో 100 మార్కులకు లిఖిత పరీక్ష ఉంటుంది. కానీ ప్రదర్శనా కళల కోర్సులలో (అంటే లలితకళాపీఠంలోని కోర్సులలో) ప్రవేశ పరీక్ష సిద్ధాంతానికి 50 మార్కులు, ప్రాయోగికానికి 50 మార్కులతో ఉంటుంది.

2. నిర్ణీత సీట్ల సంఖ్య కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన కోర్సులకు ప్రవేశ పరీక్ష లేకుండానే మార్కుల ప్రాతిపదికన ప్రవేశం కల్పించడం జరుగుతుంది.

3. సాయంకాలం కోర్సులన్నింటికీ మౌఖిక పరీక్ష ద్వారా ప్రవేశం కల్పించడం జరుగుతుంది.

4. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రవేశాలు జరుగుతాయి. అన్ని కోర్సుల్లో ప్రవేశానికి కనీసం 36 శాతం (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 15 శాతం) మార్కులు పొందిన అభ్యర్థులు అర్హులు. ప్రదర్శన కళల కోర్సుల్లో సిద్ధాంతం, ప్రాయోగికం పరీక్షల్లో విడివిడిగా కనీస నిర్ణీత అర్హత మార్కులు 18+18 శాతం (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 7.5+7.5 శాతం) పొందిన వారే ప్రవేశానికి అర్హులవుతారు.

5. ఏ కోర్సుకైనా ఐదుగురు కంటే తక్కువమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నట్లయితే ఆ కోర్సు నిర్వహించడం వీలుపడదు. ప్రాథమిక-మనోధర్మ సంగీతం, ప్రవీణ- మనోధర్మ సంగీతం కోర్సులలో పదిమంది కంటే తక్కువమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నట్లయితే ఆ కోర్సులు నిర్వహించడం వీలుపడదు.

6. ఏ విశ్వవిద్యాలయం నుంచైనా ఒక కోర్సు పూర్తి చేసిన వారు తిరిగి అదే కోర్సులో ప్రవేశానికి అర్హులుకారు.

# 9. పిహెచ్.డి. కోర్సుల సీట్లు, అర్హతలు, నియమనిబంధనలు

## హైదరాబాద్ ప్రాంగణం

| | | |
|---|---|---|
| **1. భాషాశాస్త్రం** (సీట్ల సంఖ్య- 2) | : | భాషాశాస్త్రంలోగానీ, అనువర్తిత భాషాశాస్త్రంలోగానీ, లాంగ్వేజ్ సైన్సెస్‌లోగానీ, అనువాద అధ్యయనంలోగానీ ఎం.ఏ. పూర్తిచేసి ఉండాలి. |
| **2. నృత్యం** (సీట్ల సంఖ్య – 5) | : | నృత్యంలో పి.జి. డిగ్రీ కలిగి ఉండాలి. |
| **3. రంగస్థల కళలు** (సీట్ల సంఖ్య–1) | : | ఎం.ఎ./ఎం.పి.ఏ. రంగస్థల కళలు డిగ్రీ కలిగి ఉండాలి. |
| **4. జ్యోతిషం** (సీట్ల సంఖ్య–3) | : | ఎం.ఎ. జ్యోతిషం డిగ్రీ కలిగి ఉండాలి |
| **5. తెలుగు** (సీట్ల సంఖ్య–6) | : | ఎం.ఏ తెలుగు పూర్తి చేసి ఉండాలి. |
| **6. తులనాత్మక సాహిత్యం** (సీట్ల సంఖ్య–2) | : | ఏదైనా భారతీయ భాషలో ఎం.ఏ తోపాటు తెలుగు సాహిత్య పరిజ్ఞానం కలిగి ఉండాలి |

## వరంగల్ ప్రాంగణం

| | | |
|---|---|---|
| 1. **జానపద, గిరిజన విజ్ఞానం** (సీట్ల సంఖ్య–3) | : | సంబంధిత విషయంలో లేదా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తించిన అనుబంధ విషయంలో పి.జి. |

## నియమ నిబంధనలు

**1.** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వివిధ శాఖలు / కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న పిహెచ్.డి. కోర్సులకు సంబంధించి 2015-16 విద్యాసంవత్సరానికి ఈ నియమ నిబంధనలు వర్తిస్తాయి.

**2. ప్రవేశ ప్రక్రియ–అర్హత**

కింది అర్హత ప్రమాణాలకు లోబడి ఏ అభ్యర్థి అయినా పిహెచ్.డి. కోర్సులో చేరడానికి అర్హులు.

2.1. గుర్తింపుపొందిన విశ్వవిద్యాలయం నుంచి 55 శాతం (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 50శాతం) మార్కులతో సంబంధిత విషయంలో లేదా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తించిన అనుబంధ విషయంలో పి.జి. డిగ్రీ లేదా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి న్యూఢిల్లీలోని దూరవిద్యామండలి గుర్తింపు పొందిన దూరవిద్యలో 55శాతం (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 50శాతం) మార్కులతో సంబంధిత విషయంలో లేదా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తించిన అనుబంధ విషయంలో పి.జి. డిగ్రీ (గ్రేడ్లు/క్రెడిట్‌ల రూపంలో మార్కు కార్డులు ఉంటే వాటిని మార్కులలోనికి మార్చడం జరుగుతుంది) మరియు

2.2. యు.జి.సి. రీసెర్చ్ ఫెలోషిప్ లేదా యు.జి.సి. నెట్ పరీక్షలో గానీ, రాష్ట్ర ప్రభుత్వ స్లెట్/సెట్ పరీక్షలో గానీ అర్హత లేదా సంబంధిత విషయంలో గానీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తించిన అనుబంధ విషయంలో గానీ రెగ్యులర్ విధానంలో దరఖాస్తు చేసుకునే నాటికి ఎం.ఫిల్. లేదా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన పిహెచ్.డి. ప్రవేశ పరీక్షలో అర్హత కలిగి ఉండాలి.

(పై 2.1, 2.2 అంశాలలో అర్హత ఉన్నంత మాత్రాన పిహెచ్.డి. కోర్సులో ప్రవేశం రాదు. ఆయా శాఖల్లో పర్యవేక్షకుల వద్ద అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య, అభ్యర్థి విద్యాత్మక రికార్డు, పిహెచ్.డి. ప్రవేశం కోసం నిర్వహించే మౌఖిక పరీక్షలో అభ్యర్థి కనబరిచే ప్రతిభ ఆధారంగా పిహెచ్.డి. ప్రవేశం ఉంటుంది).

2.3. విదేశంలో లేదా భారతదేశంలోని విశ్వవిద్యాలయంలో పి.జి. కోర్సు చేసిన విదేశీ విద్యార్థి పిహెచ్.డి. కోర్సులో చేరడానికి సంబంధించిన అర్హతలను సంబంధిత పిహెచ్.డి. ప్రవేశ కమిటీ పి.జి. డిగ్రీలో అభ్యర్థికి ఉన్న పాఠ్యాంశాలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయిస్తుంది. అంతేకాకుండా అభ్యర్థి సంబంధిత పీఠాధిపతి / కేంద్రాధిపతికి దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. అప్పుడు పిహెచ్.డి. ప్రవేశ కమిటీ పిహెచ్.డి. కోర్సు చెయ్యడానికి అభ్యర్థికి ఉన్న అర్హతలను పరిశీలిస్తుంది.

2.4. విశ్వవిద్యాలయం పిహెచ్.డి. ప్రవేశాల కోసం ఇచ్చే నోటిఫికేషన్ అనుసరించి ప్రతి విద్యార్థి దరఖాస్తుతో పాటు సమగ్రమైన పరిశోధన ప్రతిపాదన, లక్ష్యాలు, పరిశోధన విధానం, ఊహ ప్రతిపాదన సమర్పించాలి.

2.5. ఏదైనా ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ శాఖలలో పైన తెలిపిన అర్హతలను ఎప్పుడైనా మార్చడానికి విశ్వవిద్యాలయానికి హక్కు ఉంది.

**3. అర్హత పరీక్ష**

3.1. పొశ్రీతెవివి పిహెచ్.డి. అర్హత పరీక్ష పేరుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా అభ్యర్థులకు పిహెచ్.డి. కోర్సులో ప్రవేశం కల్పించడం జరుగుతుంది.

3.2. పైన (2.1) తెలిపిన విధంగా పి.జి. డిగ్రీలో కనీస మార్కుల శాతం ఉన్న అభ్యర్థులందరూ పిహెచ్.డి. ప్రవేశ పరీక్ష రాయవలసి ఉంటుంది.

3.3. ఈ కింది అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుంది.

అ) జాతీయస్థాయిలో యు.జి.సి. నిర్వహించే పరీక్షలో రీసెర్చి ఫెలోషిప్ మంజూరైన అభ్యర్థులు

ఆ) యు.జి.సి. 'నెట్' లేదా రాష్ట్ర ప్రభుత్వ 'స్లెట్/సెట్' పరీక్ష పాసైన అభ్యర్థులు

ఇ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సంబంధిత విషయంలో లేదా తెలుగు విశ్వవిద్యాలయం గుర్తించిన అనుబంధ విషయంలో దరఖాస్తుచేసుకునే నాటికి రెగ్యలర్ ఎం.ఫిల్. డిగ్రీ ఉన్న అభ్యర్థులు

3.4 విశ్వవిద్యాలయంలో గానీ, గుర్తింపు పొందిన సంస్థల్లో గానీ వివిధ పరిశోధన ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ప్రాజెక్ట్ ఫెలోస్, ఎఫ్.ఐ.పి. అభ్యర్థులు (ఉదా: కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు), జాతీయ పరిశోధన సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పూర్తికాలిక లేదా అంశకాలిక పిహెచ్.డి. కోర్సు చేయదలిస్తే పిహెచ్.డి. ప్రవేశం కోసం పొశ్రీతెవివి పిహెచ్.డి. అర్హత పరీక్ష రాయవలసి ఉంటుంది.

3.5 సాధారణంగా అర్హత పరీక్ష ఈ కింది విధంగా ఉంటుంది.

అ) అర్హత పరీక్ష 100 మార్కులకు ఉంటుంది

ఆ) రాత పరీక్ష ఉంటుంది

ఇ) సంబంధిత శాఖ పాఠ్యనిర్ణాయక సంఘం ఆమోదించిన పి.జి. పాఠ్యాంశాలు అర్హత పరీక్షలో ఉంటాయి.

3.6 పిహెచ్.డి. ప్రవేశ రాత పరీక్షలో కనీస అర్హత మార్కులు : ఓపెన్ కేటగిరీ అభ్యర్థులకు 30శాతం, బి.సి. అభ్యర్థులకు 25 శాతం, ఎస్.సి. / ఎస్.టి. /వికలాంగ అభ్యర్థులకు 15 శాతం మార్కులు.

3.7. పిహెచ్.డి. ప్రవేశ పరీక్షలో సాధించిన అర్హత ప్రస్తుత విద్యాసంవత్సరానికి మాత్రమే ఉపయోగం.

**4. ప్రవేశ మౌఖిక పరీక్ష**

4.1. మౌఖిక పరీక్ష ఆధారంగా ప్రవేశ కమిటీ అభ్యర్థికి ప్రవేశాన్ని కల్పిస్తుంది. పిహెచ్.డి. ప్రవేశ కమిటీ అభ్యర్థి పరిశోధన ఆసక్తిని, విషయ పరిజ్ఞానాన్ని, ఎన్నుకున్న పరిశోధనాంశంపై ఉన్న అవగాహనను, ప్రతిపాదిస్తున్న పరిశోధన పద్ధతులను, అభ్యర్థికి ఉన్న పరిశోధన అవకాశాలను పరీక్షిస్తుంది.

**5. పిహెచ్.డి. కోర్సులో ప్రవేశం / నమోదు రెండు కేటగిరీల కింద ఉంటుంది.**

5.1. **మొదటి కేటగిరీ :** జాతీయ స్థాయి ఫెలోషిప్ పొందినవారు. జాతీయస్థాయిలో యు.జి.సి. నిర్వహించే పరీక్షలో రీసెర్చి ఫెలోషిప్ (జె.ఆర్.ఎఫ్.) మంజూరైన అభ్యర్థులు/ రెగ్యులర్ ఎం.ఫిల్. పూర్తిచేసి ఆర్.జి.ఎన్.ఎఫ్. కలిగివున్న అభ్యర్థులు. వీరి విషయంలో ప్రవేశ పద్ధతి కింది విధంగా ఉంటుంది.

5.1.1. విశ్వవిద్యాలయం పిహెచ్.డి. ప్రవేశాల కోసం ఇచ్చే నోటిఫికేషన్ అనుసరించి జె.ఆర్.ఎఫ్. లేదా రెగ్యులర్ ఎం.ఫిల్. పూర్తిచేసి ఆర్.జి.ఎన్.ఎఫ్. కలిగి ఉన్న అభ్యర్థి పూరించిన దరఖాస్తును సంబంధిత పీఠాధిపతి/ కేంద్రాధిపతికి సమర్పించాలి.

5.1.2. పిహెచ్.డి. ప్రవేశ కమిటీ మౌఖిక పరీక్ష నిర్వహించి మార్కులు వేస్తుంది. అభ్యర్థి తను ఎంచుకున్న పరిశోధనాంశం పట్ల తనకు గల ఆసక్తిని వివరించాలి. అభ్యర్థి పరిశోధనాంశాన్ని, పర్యవేక్షకుల స్పెషలైజేషన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రవేశ కమిటీ పర్యవేక్షకులను కేటాయిస్తుంది.

5.1.3. ఫెలోషిప్ ఉన్న అభ్యర్థులు పూర్తికాలిక పిహెచ్.డి. కోర్సులో మాత్రమే చేరవలసి ఉంటుంది. (పూర్తికాలిక, అంశకాలిక వివరాలకు సెక్షన్ 6 చూడండి)

5.2. **రెండవ కేటగిరీ :** నెట్/స్లెట్/సెట్ ఉన్న అభ్యర్థులు, రెగ్యులర్ ఎం.ఫిల్. కలిగివున్న అభ్యర్థులు, తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన పిహెచ్.డి. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు. వీరి విషయంలో ప్రవేశ పద్ధతి కింది విధంగా ఉంటుంది.

5.2.1. ఈ అభ్యర్థులు ప్రవేశ మౌఖిక పరీక్షకు హాజరు కావలసి ఉంటుంది. పిహెచ్.డి. ప్రవేశ కమిటీ ప్రతి అభ్యర్థికి మౌఖిక పరీక్ష నిర్వహించి మార్కులు వేస్తుంది. అభ్యర్థి తనకు ఆసక్తి ఉన్న పరిశోధన గురించి

కమిటీకి వివరిస్తాడు. ఆ తర్వాత అభ్యర్థి పరిశోధనాంశాన్ని, పర్యవేక్షకుల స్పెషలైజేషన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రవేశ కమిటీ పర్యవేక్షకులను కేటాయిస్తుంది.

5.2.2. పిహెచ్.డి. ప్రవేశానికి అభ్యర్థుల ఎంపిక మూడు కేటగరీలలో ఈ కింది ప్రాధాన్యతాక్రమంలో ఉంటుంది.

అ) జాతీయస్థాయిలో యు.జి.సి. నిర్వహించే పరీక్షలో రీసెర్చి ఫెలోషిప్ (జె. ఆర్. ఎఫ్.) మంజూరైన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత కల్పించి వీరికి సీట్లు కేటాయించిన తర్వాత రెండవ కేటగిరీ అభ్యర్థులకు సీట్లు కేటాయించడం జరుగుతుంది.

ఆ) రెగ్యులర్ ఎం.ఫిల్. తో ఆర్.జి.ఎన్.ఎఫ్. కలిగివున్న అభ్యర్థులకు రెండవ ప్రాధాన్యత కల్పించి వీరికి సీట్లు కేటాయించిన తర్వాత మూడవ కేటగిరీ అభ్యర్థులకు సీట్లు కేటాయించడం జరుగుతుంది.

ఇ) నెట్/స్లెట్/సెట్ అభ్యర్థులు, రెగ్యులర్ విధానంలో ఎం.ఫిల్. కలిగివున్న అభ్యర్థులు, తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన పిహెచ్.డి. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు మూడవ ప్రాధాన్యతను కల్పించి సీట్లు కేటాయించడం జరుగుతుంది.

5.2.3. మౌఖిక పరీక్ష తర్వాత పైన తెలిపిన మూడు ప్రాధాన్యతాంశాలలో ఒక్కో అంశం కింద మెరిట్ క్రమం కింది విషయాలను పరిగణనలోకి తీసుకొని 100 మార్కులకు తయారుచేయడం జరుగుతుంది.

**అ) పి.జి. డిగ్రీలో పొందిన మార్కులకు (20 మార్కులు)**

| | | |
|---|---|---|
| 80 శాతం పైన | : | 20 మార్కులు |
| 70 శాతం పైన | : | 15 మార్కులు |
| 60 శాతం పైన | : | 10 మార్కులు |
| 55 శాతం పైన | : | 5 మార్కులు |

(ఎస్.సి/ఎస్.టి. /వికలాంగ అభ్యర్థులకు 50 శాతం)

**ఆ) పరిశోధన ప్రతిపాదన, ప్రజంటేషన్‌కు (20 మార్కులు)**

| | | |
|---|---|---|
| సమగ్రమైన పరిశోధన ప్రతిపాదన | : | 10 మార్కులు |
| ప్రజంటేషన్ | : | 10 మార్కులు |

**ఇ) ప్రాజెక్ట్ ఫెలో/ పత్రాల ప్రచురణ/బోధనానుభవానికి (30 మార్కులు)**

| | | |
|---|---|---|
| ఒక సంవత్సరం, అంతకంటే ఎక్కువ ప్రాజెక్ట్ ఫెలో అనుభవం ఉంటే | : | 10 మార్కులు |
| ఐఎస్ఎస్ఎన్/ఐఎస్‌బిఎన్ సంఖ్యగల జర్నల్స్ లేదా గ్రంథ సంకలనాలలోని సంబంధిత సబ్జక్ట్ పరిశోధన వ్యాసం ఒక్కొక్కదానికి (గరిష్టంగా రెండు) | : | 5మార్కులు (మొత్తం10 మార్కులు) |

| | | |
|---|---|---|
| ప్రభుత్వ/ఎయిడెడ్ కళాశాలల్లో | : | 5 మార్కులు |
| పి.జి/యు.జి బోధనానుభవం– | | (మొత్తం 10 మార్కులు) |
| ఒక్కొక్క సంవత్సరానికి | | |
| (గరిష్టంగా రెండు) | | |

ఈ) **జె.ఆర్.ఏఫ్/నెట్/సెట్/స్లెట్/ ఎం.ఫిల్. /ఆర్.జి.ఎన్.ఎఫ్ (30 మార్కులు)**

| | | |
|---|---|---|
| జెఆర్ఎఫ్ /నెట్/స్లెట్/సెట్/ఆర్‌జిఎన్ఎఫ్ తో ఎం.ఫిల్ | : | 30 మార్కులు |
| రెగ్యులర్ ఎం.ఫిల్ | : | 20 మార్కులు |
| ఆర్.జి.ఎన్.ఎఫ్. | : | 10 మార్కులు |

5.2.4. పిహెచ్.డి. ప్రవేశాల కోసం నిర్వహించే మౌఖిక పరీక్షలో కనీస అర్హత మార్కులు : ఓపెన్ కేటగిరీ అభ్యర్థులకు 30 శాతం, బి.సి. అభ్యర్థులకు 25 శాతం, ఎస్.సి. / ఎస్.టి. /వికలాంగ అభ్యర్థులకు 15 శాతం మార్కులు.

5.3 **రిజర్వేషన్**

5.4. రెండవ కేటగరీలో (నెట్/స్లెట్/సెట్ ఉన్న అభ్యర్థులు, గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి రెగ్యులర్ విధానంలో ఎం.ఫిల్. పూర్తిచేసిన అభ్యర్థులు, తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన పిహెచ్.డి. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు) పిహెచ్.డి. ప్రవేశం పొందే అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ విధానాన్ని పాటించి ప్రవేశాలు కల్పించడం జరుగుతుంది.

5.5. వికలాంగులకు అన్ని పీఠాలను, కేంద్రాలను కలిపి ఒక యూనిట్‌గా పరిగణించి 3 శాతం రిజర్వేషన్ అమలుపరచడం జరుగుతుంది. ఇందుకోసం పిహెచ్.డి. కోర్సు ఉన్న సబ్జక్టులకు ఆంగ్ల అకారాది క్రమంలో ప్రాధాన్యతను కల్పిస్తూ తదుపరి సంవత్సరం మరొక సబ్జక్టుకు అవకాశం కల్పించడమవుతుంది. అకారాది క్రమంలో ముందుగా వచ్చే ఏదైనా ఒక సబ్జక్టులో ఆ సంవత్సరంలో అభ్యర్థులు లేని పక్షంలో అకారాది క్రమంలో తరువాత వచ్చే సబ్జక్టుకు ఛాయిస్ వెళ్తుంది. తదుపరి సంవత్సరంలో గతంలో అభ్యర్థులు లేక వదలివేసిన సబ్జక్టులకు అవకాశం కల్పిస్తూ అభ్యర్థులను కేటాయించిన సబ్జక్టులను వదలివేసి అకారాది క్రమాన్ని పాటించడం జరుగుతుంది.

## 6. పూర్తికాలిక / అంశకాలిక పిహెచ్.డి. విద్యార్థులు

### 6.1. పూర్తికాలిక విద్యార్థులు

6.1.1. పూర్తికాలికంగా నమోదు చేసుకున్న పిహెచ్.డి. పరిశోధక విద్యార్థులు కోర్సు కాల వ్యవధి మొత్తం పూర్తికాలిక పరిశోధన చెయ్యవలసి ఉంటుంది. యు.జి.సి. రీసెర్చి ఫెలోషిప్‌తోను, ఎం.ఫిల్. చేసి ఆర్.జి.ఎన్.ఎఫ్. తోను ప్రవేశం పొందిన విద్యార్థులు పూర్తికాలికంగా మాత్రమే పరిశోధన చెయ్యవలసి ఉంటుంది.

6.1.2. పూర్తికాలిక విద్యార్థులకు ప్రవేశం పొందిన తేదీ నుంచి కాలపరిమితి మూడు సంవత్సరాలు

6.1.3. పూర్తికాలిక విద్యార్థి కోర్సు కాలపరిమితిలో ఎలాంటి ఉద్యోగం చేయకూడదు. అయితే, పరిశోధన ప్రాజెక్టులు / సలహా సంప్రదింపుల ప్రాజెక్టులలో పనిచేయొచ్చు. వీరు రెగ్యులర్‌గా నెలసరి పారితోషికం పొందుతున్నట్లయితే సాంఘిక సంక్షేమశాఖ వారి స్కాలర్‌షిప్పులు గాని, హాస్టలు వసతి గాని ఉండవు.

6.1.4. పూర్తికాలిక విద్యార్థిగా చేరుతున్న ఉద్యోగి పిహెచ్.డి.లో నమోదు చేసుకుంటున్న తరుణంలోనే పిహెచ్.డి. కోర్సు కాలపరిమితి పర్యంతం సెలవు మంజూరు చేస్తున్నట్లు యాజమాన్యం నుంచి లేఖను సమర్పించవలసి ఉంటుంది.

6.1.5. పూర్తికాలిక విద్యార్థులకు, ఉన్న ఖాళీలను బట్టి గరిష్ఠంగా 3 సంవత్సరాలు మాత్రమే హాస్టల్ సౌకర్యం కల్పించడం జరుగుతుంది. దీనికి కూడా ప్రతి 6 మాసాలకు ఒకసారి విద్యార్థి ప్రగతి సంతృప్తికరంగా ఉన్నదని పర్యవేక్షకుల నుంచి, పీఠాధిపతి / కేంద్రాధిపతి నుంచి నివేదికను చీఫ్ వార్డెన్‌కు సమర్పించవలసి ఉంటుంది.

6.2. **అంశకాలిక విద్యార్థులు**

6.2.1. పిహెచ్.డి. ప్రవేశానికి అర్హత పొంది పూర్తికాలిక పరిశోధకులు కాని వారిని అంశకాలిక విద్యార్థులుగా పరిగణించడం జరుగుతుంది.

6.2.2. అంశకాలిక విద్యార్థులకు ప్రవేశం పొందిన రోజు నుంచి కాలపరిమితి 3 సంవత్సరాలు.

6.2.3. అంశకాలిక విద్యార్థులు పిహెచ్.డి. కోర్సులో ప్రవేశం తీసుకుంటున్నప్పుడే తమ యాజమాన్యం నుంచి అనుమతి పత్రాన్ని సమర్పించవలసి ఉంటుంది.

6.2.4. అంశకాలిక విద్యార్థులు ప్రవేశం తీసుకుంటున్నప్పుడే పిహెచ్.డి. కోర్సులో తరగతులకు హాజరవడానికి వీలుగా కనీసం 6 మాసాల పాటు సెలవు తీసుకుంటున్నట్లుగా తమ అంగీకార పత్రాన్ని, సెలవు మంజూరు చేస్తున్నట్లు యాజమాన్యం నుంచి అనుమతి పత్రాన్ని కూడా సమర్పించవలసి ఉంటుంది. యాజమాన్యం నుంచి అనుమతి పత్రం లేకుండా పిహెచ్.డి.లో ప్రవేశం కల్పించడం వీలుపడదు.

6.2.5. అంశకాలిక విద్యార్థికి హాస్టలు వసతి ఉండదు.

6.3. ఏ విద్యార్థి అయినా పూర్తికాలికం నుంచి అంశకాలికానికి కాని లేదా అంశకాలిక నుంచి పూర్తికాలికానికి కాని తగిన కారణం ఉన్నప్పుడే పీఠాధిపతి / కేంద్రాధిపతి అనుమతితో మార్చుకోవచ్చును.

6.4. పిహెచ్.డి.లో పూర్తికాలికంగా గానీ అంశకాలికంగా గానీ చేరిన విద్యార్థి కాలపరిమితిలో ఈ విశ్వవిద్యాలయం నుంచిగానీ మరే ఇతర విశ్వవిద్యాలయం నుంచిగానీ ఏ విధమైన రెగ్యులర్/ దూరవిద్య డిగ్రీ కోర్సులో చేరకూడదు. అలా చేరిన పక్షంలో పిహెచ్.డి. ప్రవేశం రద్దవుతుంది.

**7. పిహెచ్.డి. కోర్సు కాలపరిమితి పొడిగింపు**

7.1. అ) పూర్తికాలిక/అంశకాలిక పిహెచ్.డి. కోర్సు కాలపరిమితి 3 సంవత్సరాలు పూర్తైన తర్వాత 2 పొడిగింపుల (2 సంవత్సరాలు) వరకు అవకాశం ఉంటుంది.
ఆ) ఏ అభ్యర్థి అయినా కాలపరిమితి పొడిగింపును ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కోరవలసి

ఉంటుంది. ఇందుకోసం ఆ విద్యార్థి నిరంతర పరిశోధనలో నిమగ్నమై ఉన్నారని అతని పరిశోధనా ప్రగతి సంతృప్తికరంగా ఉందని పర్యవేక్షకులు సిఫారసు చేయాలి. అంతేగాక గ్రంథాలయం, శాఖ/కేంద్రంలో, హాస్టల్‌లో విద్యార్థికి బకాయిలు లేవని సంబంధిత అధికారులు ధ్రువీకరించాలి. ఒక్కో సంవత్సరం పొడిగింపునకు విద్యార్థి నిర్ధారిత రుసుం చెల్లించాలి.

ఇ) పొడిగింపును కోరుకునే విద్యార్థి లిఖిత పూర్వకంగా తన అభ్యర్థనను, అంతవరకూ జరిపిన పరిశోధనా ప్రగతి నివేదిక, నిర్ధారిత రుసుముతో సహా సమర్పించాలి. దీనిని పర్యవేక్షకులు, శాఖాధిపతి, పాఠ్య నిర్ణాయక మండలి అధ్యక్షులు సిఫారసు చేయాలి. ఈ అభ్యర్థన కాలపరిమితి ముగియడానికి రెండు నెలల ముందే సమర్పించాలి. లేని పక్షంలో అభ్యర్థనను నిరాకరించడం జరుగుతుంది.

ఈ) పర్యవేక్షకులు, శాఖాధిపతి, పాఠ్యనిర్ణాయక మండలి అధ్యక్షుల సిఫారసు మేరకు పీఠాధిపతి/కేంద్రాధిపతి పిహెచ్.డి. అభ్యర్థికి ఒక్కోసారి సంవత్సరానికి మించకుండా కాలపరిమితిని 2 సంవత్సరాలు పొడిగించవచ్చును. అయితే పిహెచ్.డి. కోర్సు పూర్తి కాలపరిమితి 5 సంవత్సరాలు (3 ప్లస్ 2 పొడిగింపులు) ముగిసిన తర్వాత పూర్తికాలిక, అంశకాలిక అభ్యర్థులందరికీ పిహెచ్.డి. నమోదు రద్దవుతుంది.

7.2. గరిష్ఠ కాలపరిమితి 5 సంవత్సరాలు ముగిసిన తర్వాత అభ్యర్థి పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం ఎట్టి పరిస్థితుల్లోను ఆమోదించబడదు. అభ్యర్థి మరలా పిహెచ్.డి.కి దరఖాస్తు పెట్టుకొని ప్రవేశం పొంది కోర్సు వర్క్ చేసి ప్రీ పిహెచ్.డి. పరీక్ష కూడా రాయవలసి ఉంటుంది. ఇటువంటి అభ్యర్థికి హాస్టల్ వసతి కల్పించబడదు.

## 8. కోర్సు వర్క్, ప్రీ పిహెచ్.డి. పరీక్ష

8.1. పిహెచ్.డి.లో నమోదు చేసుకున్న పై రెండు విభాగాల విద్యార్థులు తమ తమ శాఖల్లో ఒక సెమిస్టర్ తరగతులకు హాజరు కావలసి ఉంటుంది. అయితే రెగ్యులర్ పద్ధతిలో ఎం.ఫిల్. డిగ్రీ పొందిన విద్యార్థులు ఎం.ఫిల్. కోర్సులో భాగంగా కోర్సు వర్క్ చేసి ఉన్న పక్షంలో పిహెచ్.డి. కోర్సు వర్క్ నుంచి మినహాయింపుకు అర్హులు.

8.2. పిహెచ్.డి. కోర్సు వర్క్ లో పరిశోధన సిద్ధాంతానికి సంబంధించిన రెండు పేపర్లు ఉంటాయి. పేపర్-1 - పరిశోధన పద్ధతులు: శాఖలోని విద్యార్థులందరికీ ఒకే విధంగా ఉంటుంది (100 మార్కులు). ఈ పేపర్‌కు చెందిన పాఠ్య ప్రణాళిక, పరిశోధన పద్ధతులు, నైపుణ్యాలకు సంబంధించి ఉంటుంది. పేపర్-2- పరిశోధనాంశం విస్తృత అధ్యయనం (100 మార్కులు): ఈ పాఠ్య ప్రణాళికలో ఆయా ప్రత్యేక పరిశోధనాంశాలకు సంబంధించిన సమకాలీన భావనలు / ధోరణల విస్తృత అధ్యయనం ఉంటుంది. ఈ విస్తృత అధ్యయనం 5 ప్రత్యేకాంశాలకు పరిమితమై ఉంటుంది. అభ్యర్థి పై రెండు పేపర్లలోనూ పరీక్ష (ప్రీ పిహెచ్.డి. పరీక్ష) రాయవలసి ఉంటుంది.

8.3. అంశకాలిక / పూర్తికాలిక అభ్యర్థులకు కనీసం 75 శాతం హాజరు ఉంటేనే ప్రీ పిహెచ్.డి. పరీక్ష రాయడానికి అర్హులు.

8.4. కనీసం 75 శాతం హాజరు లేని వారు ప్రీ పిహెచ్.డి. పరీక్ష రాయడానికి అర్హులు కాదు. వీరు తరువాతి బ్యాచ్ విద్యార్థులతో మళ్ళీ తరగతులకు హాజరు కావలసి ఉంటుంది.

8.5. పిహెచ్.డి. కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులందరూ సిద్ధాంత వ్యాసం సమర్పించే ముందు ప్రీ పిహెచ్.డి. పరీక్షలో ఉత్తీర్ణులు కావలసి ఉంటుంది. అయితే రెగ్యులర్‌గా ఎం.ఫిల్. కోర్సు చేసి డిగ్రీ పొందిన వారికి మాత్రం ప్రీ పిహెచ్.డి. పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుంది.

8.6. ప్రీ పిహెచ్.డి. పరీక్షలు తెలుగులో / ఇంగ్లీషులో రాయవచ్చు. తులనాత్మక అధ్యయన కేంద్రం విద్యార్థులు హిందీలో, సంస్కృతంలో పిహెచ్.డి. చేస్తున్న విద్యార్థులు సంస్కృతంలోనూ రాయవచ్చు.

8.7. అన్ని శాఖలు / కేంద్రాల్లోను ప్రీ పిహెచ్.డి. పరీక్షలో ఉత్తీర్ణతకు ప్రతి పేపర్‌లోను కనీసం 50 శాతం మార్కులు రావాలి.

8.8. అభ్యర్థి కోర్సులో చేరిన తర్వాత మొదటగా నిర్వహించే ప్రీ పిహెచ్.డి. పరీక్షలో ఒక పేపర్‌లో గానీ రెండు పేపర్లలో గానీ కనీస మార్కులు సాధించని పక్షంలో లేదా ప్రీ పిహెచ్.డి. పరీక్షలు రాయని పక్షంలో వెంటనే వచ్చే విద్యాసంవత్సరంలోని విద్యార్థులతో పాటు రెండు పేపర్లను మరలా రాసి కనీస మార్కులను తెచ్చుకోవలసి ఉంటుంది.

8.9. వరుసగా రెండు సార్లు ప్రీ పిహెచ్.డి. పరీక్షలో ఉత్తీర్ణత సాధించని విద్యార్థి పిహెచ్.డి. ప్రవేశం రద్దవుతుంది. విద్యార్థి కోర్సులో చేరిన తర్వాత నిర్వహించే మొదటి లేదా రెండవ ప్రీ పిహెచ్.డి. పరీక్షలో ఉత్తీర్ణత సాధించవలసి ఉంటుంది.

## 9. ప్రగతి నివేదిక

9.1. కోర్సు వర్క్, ప్రీ పిహెచ్.డి. పరీక్ష ముగిసిన తర్వాత ప్రతి విద్యార్థి 6 మాసాలకు ఒకసారి ప్రగతి నివేదికను పర్యవేక్షకులు, పరిశోధక కమిటీల ద్వారా పీఠాధిపతి / కేంద్రాధిపతికి సమర్పించవలసి ఉంటుంది. ఈ నివేదికలో పూర్వ పరిశోధనల సమీక్ష, సేకరించిన దత్తాంశం, శోధన నైపుణ్యాలు, పరిశోధన ప్రగతి, పరిశోధనాంశంపై జరిపిన చర్చలు, నూతన ఆవిష్కరణలు పొందుపరచాలి.

9.2. అభ్యర్థి వరుసగా రెండు అర్ధ సంవత్సర ప్రగతి నివేదికలు సమర్పించని పక్షంలో లేదా అభ్యర్థి చూపిన ప్రగతి సంతృప్తికరంగా లేని పక్షంలో పర్యవేక్షకుడిని సంప్రదించి ప్రవేశాన్ని రద్దు చేయడానికి పరిశోధన కమిటీ పీఠాధిపతి / కేంద్రాధిపతికి సిఫారసు చేయవలసి ఉంటుంది.

## 10. పరిశోధనా సదస్సులు

10.1. పిహెచ్.డి. కోర్సు కాలపరిమితిలోగా శాఖ నిర్వహించే మూడు పరిశోధనా సదస్సులలో అభ్యర్థి తన పరిశోధనకు సంబంధించి మూడు పత్రాలను సమర్పించవలసి ఉంటుంది.

10.2. మొదటి సదస్సు ప్రీ పిహెచ్.డి. పరీక్ష జరిగిన సంవత్సరంలోగా ఉంటుంది. మొదటి సదస్సును 'పరిశోధనా రూపకల్పన' సదస్సుగా వ్యవహరిస్తారు. ఇందులో విద్యార్థి తన పూర్వ పరిశోధనా సమీక్ష, పరిశోధనా ప్రణాళికకు సంబంధించి పత్రసమర్పణ చేయవలసి ఉంటుంది.

10.3. రెండవ సదస్సు మొదటి సదస్సు జరిగిన 18 మాసాలకు ఉంటుంది. ఈ సదస్సు పేరు 'పరిశోధనా ప్రగతి'.

10.4. సంబంధిత శాఖాధిపతి / కేంద్రాధిపతి, పాఠ్యనిర్ణాయక మండలి అధ్యక్షులు ఈ సదస్సులు జరిగినట్లుగా ధ్రువీకరించాలి. ఈ ధ్రువీకరణ పత్రాలను అభ్యర్థి సిద్ధాంత వ్యాసం సమర్పించేటప్పుడు దరఖాస్తుతో జతపరచాలి.

10.5. మూడవ సదస్సు పేరు 'సిద్ధాంత వ్యాస సమర్పణ పూర్వ సదస్సు'. ఇందులో తన సిద్ధాంత వ్యాసాన్ని సమగ్రంగా వివరించి శ్రోతల స్పందనలు, వ్యాఖ్యానాలు, సూచనలు స్వీకరించి వీనిని సిద్ధాంత వ్యాసం తుది ప్రతిలో చేర్చవలసి ఉంటుంది. ఈ సదస్సు సమయానికి పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం ముసాయిదా ప్రతి సిద్ధంగా ఉండాలి. ఈ సదస్సు సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి మూడు మాసాల ముందు ఉంటుంది. ఈ సదస్సు నిర్వహణను శాఖాధిపతి / కేంద్రాధిపతి, పాఠ్యనిర్ణాయక మండలి అధ్యక్షుడు, పర్యవేక్షకులు ధ్రువీకరించవలసి ఉంటుంది. ఈ ధ్రువీకరణ పత్రాన్ని సిద్ధాంత వ్యాసం సమర్పించేటప్పుడు దరఖాస్తుతో జతపరచాలి.

**11. పరిశోధనాంశం, సిద్ధాంత వ్యాసం శీర్షికల సవరణ**

11.1. అభ్యర్థి ప్రవేశం తీసుకున్న తర్వాత సంవత్సరం లోపల, లేదా ప్రీ పిహెచ్.డి. పరీక్ష రాసే లోపల (ఏది ముందైతే అది) అభ్యర్థించిన పక్షంలో పరిశోధనాంశం మార్చుకోవడానికి పీఠాధిపతి/ కేంద్రాధిపతి అనుమతించవచ్చు. విద్యార్థి అభ్యర్థనను పర్యవేక్షకులు, పరిశోధన కమిటీ సిఫారసు చేయవలసి ఉంటుంది. అయితే ఇటువంటి సవరణ ఒక్కసారి మాత్రమే అనుమతించడం జరుగుతుంది. అభ్యర్థి ప్రీ పిహెచ్.డి. పరీక్ష రాసిన తర్వాత పరిశోధనాంశం సవరణ అనుమతించబడదు.

11.2. పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం శీర్షికను సవరించడానికి పీఠాధిపతి / కేంద్రాధిపతి అనుమతించవచ్చు. ఈ సవరణను పర్యవేక్షకులు, పరిశోధన కమిటీ సిఫారసు చేయవలసి ఉంటుంది. అయితే ఇటువంటి సవరణ ఒక్కసారి మాత్రమే అనుమతించడం జరుగుతుంది.

11.3. పరిశోధనాంశం సవరణ లేదా సిద్ధాంతం వ్యాసం శీర్షిక సవరణ చేసుకోదలచిన అభ్యర్థి రెండింటికీ నిర్ధారిత రుసుమును చెల్లించవలసి ఉంటుంది.

**12. పరిశోధనా పత్ర సమర్పణ**

12.1. పిహెచ్.డి. అభ్యర్థి సిద్ధాంత వ్యాసం సమర్పించే ముందు దానికి సంబంధించిన పరిశోధనా పత్రాన్ని గుర్తింపు పొందిన / రిఫరీడ్ జర్నల్‌లో ప్రచురించవలసి ఉంటుంది. దీని ప్రతిని గానీ, ప్రచురణకర్తల నుంచి ఈ పత్రాన్ని ప్రచురణకు స్వీకరించినట్లు లేఖను గానీ సమర్పించవలసి ఉంటుంది. ఈ పరిశోధనా పత్రాన్ని సిద్ధాంత వ్యాసంలో అనుబంధంగా చేర్చవలసి ఉంటుంది.

**13. ప్రవేశాల రద్దు**

13.1 అభ్యర్థి ప్రవేశ ఉత్తర్వులలో పేర్కొన్న పద్ధతులన్నిటినీ సంతృప్తిపరచకపోతే, పీఠాధిపతి / కేంద్రాధిపతి అతని ప్రవేశాన్ని రద్దు చేయవచ్చు.

13.2. పర్యవేక్షకులుగానీ, శాఖాధిపతిగానీ ఈ కింద పేర్కొన్న కారణాల వల్ల సిఫారసు చేస్తే, పీఠాధిపతి/ కేంద్రాధిపతి అభ్యర్థి ప్రవేశాన్ని రద్దు చేయవచ్చు.

13.2.1. వరుసగా రెండు అర్ధ సంవత్సర ప్రగతి నివేదికల్లోనూ అభ్యర్థి పరిశోధనా ప్రగతి సంతృప్తికరంగా లేనప్పుడు, లేదా అసలు వరుసగా రెండు నివేదికలు సమర్పించనపుడు

13.2.2. అభ్యర్థి తన పరిశోధనను నిలిపివేసినప్పుడు, లేదా పీఠాధిపతి / కేంద్రాధిపతి లిఖిత పూర్వక అనుమతి లేకుండా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నప్పుడు, లేదా పీఠాధిపతి / కేంద్రాధిపతి లిఖిత పూర్వక అనుమతి లేకుండా ఉద్యోగాన్ని చేపట్టినప్పుడు.

13.2.3. అభ్యర్థి విశ్వవిద్యాలయంలోపల గానీ, వెలుపల గానీ అనుచిత ప్రవర్తనకు పాల్పడినట్లు రుజువైతే, విశ్వవిద్యాలయం అతని అభ్యర్థిత్వాన్ని రద్దు చేయవచ్చు.

13.2.4. అభ్యర్థి పరిశోధనలో అక్రమ పద్ధతులు, గ్రంథచౌర్యానికీ పాల్పడినట్లు తెలిసిన పక్షంలో, అప్పటికే అతని పరీక్షా ఫలితం ప్రకటింపబడినప్పటికీ, పరీక్షల నియంత్రణాధికారి దాన్ని నిలిపివేయడం లేదా రద్దు చేయడం చేయవచ్చు.

**14. సిద్ధాంతవ్యాసం సమర్పణ**

14.1. ఎం. ఎ. డిగ్రీతో పిహెచ్.డి. కోర్సులో చేరిన పూర్తికాలిక పరిశోధకులు ప్రవేశం పొందిన తర్వాత మూడు సంవత్సరాలకు, సంబంధిత విషయంలో లేదా విశ్వవిద్యాలయం గుర్తించిన అనుబంధ విషయంలో ఎం.ఫిల్. డిగ్రీతో పిహెచ్.డి. కోర్సులో చేరిన పూర్తికాలిక పరిశోధకులు ప్రవేశం పొందిన తర్వాత రెండు సంవత్సరాలకు, తమ సిద్ధాంతవ్యాసం సమర్పించడానికి అర్హులు. ఎం. ఎ. డిగ్రీతో పిహెచ్.డి. కోర్సులో చేరిన అంశకాలిక పరిశోధకులు ప్రవేశం పొందిన నాలుగు సంవత్సరాలకు, సంబంధిత విషయంలో లేదా విశ్వవిద్యాలయం గుర్తించిన అనుబంధ విషయంలో ఎం.ఫిల్. డిగ్రీతో పిహెచ్.డి. కోర్సులో చేరిన అంశకాలిక పరిశోధకులు ప్రవేశం పొందిన మూడు సంవత్సరాలకు, తమ సిద్ధాంతవ్యాసం సమర్పించడానికి అర్హులు. నిర్ణీత కాలం తర్వాత 30 రోజుల వరకూ అదనపు రుసుం లేకుండా సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి పీఠాధిపతి / కేంద్రాధిపతి అనుమతించవచ్చు. అయితే 5వ సంవత్సరంలో ఉన్న విద్యార్థికి ఇది వర్తించదు.

14.2. నమోదు రద్దయిన పూర్తికాలిక, అంశకాలిక అభ్యర్థులు సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి అర్హులు కారు.

14.3. పిహెచ్.డి. సిద్ధాంతవ్యాసం పూర్తి చేసిన అభ్యర్థులు ఈ కింది వాటిని పరీక్షల నియంత్రణాధికారికి సమర్పించవలసి ఉంటుంది.

14.3.1. బౌండ్ చేసిన నాలుగు సిద్ధాంత వ్యాస ప్రతులను సమర్పించాలి. వీటితోపాటు ఈ సిద్ధాంత వ్యాసం అభ్యర్థి మౌలిక రచన అని పర్యవేక్షకుడి నుంచి యోగ్యతాపత్రం, ఈ రచన తన స్వంతమనీ, దీన్ని పూర్తిగా గానీ, పాక్షికంగా గానీ మరే వ్యక్తికీ, లేదా విశ్వవిద్యాలయానికీ, సంస్థకూ సమర్పించలేదనీ అభ్యర్థి నుంచి హామీ పత్రం జతపరచి వుండాలి.

14.3.2. రిజిస్ట్రార్ పేరిట నిర్ధారిత రుసుముతో డిమాండ్ డ్రాఫ్ట్.

14.3.3. ప్రీ పిహెచ్.డి. పరీక్ష మార్కుల పత్రం, ఎం.ఏ., బి.ఎ. మార్కుల ప్రతులు.

14.3.4. సిద్ధాంత వ్యాసంలో భాగంగా సమర్పించే ప్రచురిత / లేక పత్రికలచే ప్రచురణకు ఆమోదింపబడిన పరిశోధనా వ్యాసం ప్రతి

14.3.5. పిహెచ్.డి.లో ప్రవేశం వచ్చినట్లుగా అందిన లేఖ, గడువు పొడిగింపుకు అనుమతిచ్చిన పత్రాల ప్రతులతో పాటు, ప్రవేశ సమయంలో పేర్కొన్న విధంగా రుసుము చెల్లించినట్లు రుజువులు జతపరచాలి.

14.3.6. పరిశోధనాంశంలో మార్పులు, శీర్షికలో మార్పులు ఉన్న పక్షంలో వాటికి సంబంధించిన అనుమతి పత్రం ప్రతులు జతపరచాలి.

14.3.7. పిహెచ్.డి. కాలపరిమితి లోగా, అభ్యర్థి 1. మూడు పరిశోధక సదస్సులలో పాల్గొన్నారని, 2. విశ్వవిద్యాలయం గుర్తించిన సంస్థలో పరిశోధన నిర్వహించారనీ, 3. అంశకాలిక అభ్యర్థి అయితే, సెలవుల వివరాలు సమర్పించారనీ – శాఖాధిపతి / కేంద్రాధిపతి, పర్యవేక్షకులు , పాఠ్య ప్రణాళికా సంఘం అధ్యక్షుల ధ్రువీకరణ పత్రాలు జరతపరచాలి.

14.3.8. నోద్యూస్ పత్రాలు– చీఫ్ వార్డెన్ నుంచి, పీఠాధిపతి / కేంద్రాధిపతి నుంచి, శాఖాధిపతి నుంచి, సెమినార్ గ్రంథాలయం, సాధారణ గ్రంథాలయాల అధికార్ల నుంచీ అభ్యర్థి బకాయీలు లేరన్న ధ్రువీకరణ పత్రాలను జతపరచాలి.

14.4. నిపుణుల పరిశీలన నిమిత్తం సమర్పించే సిద్ధాంత వ్యాసంలో ఈ కిందివి ఉండాలి.

14.4.1. సిద్ధాంత వ్యాసాన్ని క్వార్టో బాండ్ ఏ 4 సైజు పేపర్‌లో టైపు చేయాలి. (సుమారు 11 అంగుళాల పొడవు, 9 అంగుళాల వెడల్పు ఉన్న కాగితం మీద బొమ్మలు, మ్యాపులు మినహా సుమారుగా పేజికి 200 పదాలతో 200 పేజీలకు తగ్గకుండా ఉండాలి). బైండింగ్ మాత్రం, విశ్వవిద్యాలయ గ్రంథాలయం నిర్ధారించిన నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.

## 15. పిహెచ్.డి. మౌఖిక పరీక్ష

15.1. ముగ్గురు నిపుణులు పిహెచ్.డి. అవార్డుకు సిఫారసు చేసిన మీదటే మౌఖిక పరీక్ష నిర్వహించబడుతుంది. పిహెచ్.డి. మౌఖిక పరీక్ష సంబంధిత శాఖ / కేంద్రంలో, నిపుణుల మండలి సమక్షంలో నిర్వహింపబడుతుంది.

15.2. మౌఖిక పరీక్షకు శాఖ / కేంద్రంలోని విద్యార్థులు, అధ్యాపకులు, ఈ విషయంలో ఆసక్తి ఉన్న ఇతరులు కూడా హాజరుకావచ్చు.

15.3. మౌఖిక పరీక్ష నిర్వహించే నిపుణుల మండలి, పిహెచ్.డి. డిగ్రీ ప్రదానం చేయవచ్చునని సిఫారసు చేయవచ్చు. లేదా, తగినన్ని కారణాలు చూపుతూ, మరోసారి మౌఖిక పరీక్ష నిర్వహించాలని కూడా సిఫారసు చేయవచ్చు. రెండో దఫా మౌఖిక పరీక్షను అదే నిపుణుల మండలి నిర్వహిస్తుంది.

**16. ఫలితాల ప్రకటన**

16.1. మౌఖిక పరీక్ష ముగిసి, అందులో ప్రస్తావించిన సవరణలు కూడ చేసిన తర్వాత, అభ్యర్థి రెండు బౌండు కాపీలు, రెండు సి.డి.ల రూపంలో కాపీలు సమర్పించవలసి ఉంటుంది. ఈ బౌండ్ కాపీలు అందరికీ అందుబాటులో ఉండేలా విశ్వవిద్యాలయ సాధారణ గ్రంథాలయంలో ఒక ప్రతి, శాఖ / కేంద్రం సెమినార్ గ్రంథాలయంలో మరో ప్రతి ఉంచాలి.

16.2. సిద్ధాంతవ్యాసం సి.డి.ని పిహెచ్.డి. ప్రకటించిన 30 రోజుల్లోగా న్యూఢిల్లీలోని యు.జి.సి. కార్యాలయానికి పంపాలి. దాన్ని యు.జి.సి. వారు ఇన్‌ఫ్లిబ్‌నెట్ ద్వారా అన్ని విశ్వవిద్యాలయాలకూ, సంస్థలకూ అందుబాటులోకి తీసుకువస్తారు. మరో సి.డి. ప్రతిని విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో పొందుపరచాలి. ఈ విధంగా అభ్యర్థి రెండు హార్డ్ బౌండ్ ప్రతులను, రెండు సి.డి.లను సమర్పించిన అనంతరమే పరీక్షల నియంత్రణాధికారి పిహెచ్.డి. డిగ్రీని ప్రదానం చేస్తున్నట్టు ప్రకటన విడుదల చేస్తారు.

# 10. దరఖాస్తు చేసుకునే పద్ధతి

1. దరఖాస్తు ఫారం ఖరీదు రూ. 350/-లు (ప్రాస్పెక్టస్, రిజిస్ట్రేషన్‌తో సహా) దరఖాస్తు ఫారాలు హైదరాబాద్‌తో పాటు వరంగల్ ప్రాంగణంలో కూడా పొందవచ్చు.
2. పోస్టు ద్వారా దరఖాస్తు పొందగోరే వారు రూ. 400/-లకు 'రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్' వారి పేర ఏదేని జాతీయబ్యాంకులో డి.డి. తీసుకుని 'రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్-4 అనే చిరునామాకు పంపి పొందవచ్చు.
3. ప్రవేశ దరఖాస్తులను www.teluguuniversity.ac.in నుంచి ఇంటర్నెట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇలా డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తులను సమర్పించే అభ్యర్థులు రూ. 350/-లకు 'రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్' వారి పేర ఏదేని జాతీయబ్యాంకులో డి.డి. తీసుకుని పూరించిన దరఖాస్తుతో పాటు డి.డి.ని జతపరచి పంపవలసి ఉంటుంది.
4. పూర్తిచేసిన దరఖాస్తులను సంబంధిత పీఠాధిపతులకు/కేంద్రాధిపతులకు నేరుగా అందజేయవచ్చు లేదా పోస్టు ద్వారా పంపవచ్చు. దరఖాస్తుతో పాటు నకలు ధ్రువపత్రాలు మాత్రమే జతచేయాలి. (పోస్టు ద్వారా దరఖాస్తులు పంపే అభ్యర్థులు చివరి తేదీలోగా దరఖాస్తు అందేవిధంగా పంపవలసి ఉంటుంది. చివరి తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు. పోస్టల్ ఆలస్యానికి విశ్వవిద్యాలయం బాధ్యత వహించదు.)
5. సంబంధిత డిగ్రీ చివరి పరీక్షా ఫలితాలు వెల్లడి కాని విద్యార్థులు కూడా ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు.
6. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు స్వీకరించబడవు. దరఖాస్తు ఫారం అభ్యర్థి స్వంత దస్తూరితో పూరించాలి.

**దరఖాస్తు ఫారంతో జతపరచవలసినవి**

1. విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.teluguuniversity.ac.in నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు సమర్పించేటప్పుడు 'రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్' వారిపేర ఏదైనా జాతీయ బ్యాంకు నుంచి తీసుకున్న రూ. 350/-ల క్రాస్డ్ డి.డి.
2. దరఖాస్తు ఫారంలో కోరిన సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు
3. ఇతర విశ్వవిద్యాలయాల్లో చదివినవారు మైగ్రేషన్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు
4. స్వంత చిరునామా గల కవర్లు -2 ఒక్కొక్క కవరుపై రూ. 5/-ల పోస్టల్ స్టాంపు అతికించాలి.

**పూర్తిచేసిన దరఖాస్తులు స్వీకరణకు చివరి తేది: 31-08 - 2015**

**ప్రవేశ పరీక్షల తేదీలు : 7-09- 2015 నుంచి 10-09 -2015 వరకు**

**గమనిక:** ప్రవేశ పరీక్ష హాల్‌టికెట్లను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌నుంచి సెప్టెంబర్ 3 వ తేది తర్వాత డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోని అభ్యర్థులు ప్రవేశ పరీక్షల ప్రారంభానికి ఒక రోజు ముందుగా తమ పరీక్ష కేంద్రాల్లో రూ. 50/-లు చెల్లించి ఒక ఫోటో సమర్పించి డూప్లికేట్ హాల్ టికెట్ పొందవలసి ఉంటుంది.

**పూర్తి చేసిన దరఖాస్తులు పంపవలసిన సంబంధిత పీఠాధిపతులు/ కేంద్రాధిపతుల చిరునామాలు**

| | | | |
|---|---|---|---|
| 1 | పీఠాధిపతి, భాషాభివృద్ధి పీఠం<br>పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం<br>పబ్లిక్‌గార్డెన్స్, హైదరాబాదు – 4<br>ఫోన్: 040–23230435 ఎక్స్‌టెన్షన్ : 325 | 2 | పీఠాధిపతి, లలితకళా పీఠం<br>పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం<br>పబ్లిక్‌గార్డెన్స్, హైదరాబాదు – 4<br>ఫోన్: 040–23230641 ఎక్స్‌టెన్షన్ : 341 |
| 3 | పీఠాధిపతి, సామాజిక తదితర శాస్త్రాల పీఠం<br>పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం<br>పబ్లిక్‌గార్డెన్స్, హైదరాబాదు – 4<br>ఫోన్: 040–23230435 ఎక్స్‌టెన్షన్ : 369 | 4 | కేంద్రాధిపతి, తులనాత్మక అధ్యయన కేంద్రం<br>పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం<br>పబ్లిక్‌గార్డెన్స్, హైదరాబాదు – 4<br>ఫోన్: 040–23230435 ఎక్స్‌టెన్షన్ : 330 |
| 5 | పీఠాధిపతి, జానపద గిరిజన విజ్ఞాన పీఠం<br>పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం<br>హంటర్ రోడ్, వరంగల్ – 506 001.<br>ఫోన్: 95870-2101309 | | |

**ప్రవేశ పరీక్షా కేంద్రాలు**

హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించే వివిధ కోర్సులకు హైదరాబాద్‌లో, వరంగల్ ప్రాంగణంలో నిర్వహించే పిహెచ్.డి. కోర్సుకు వరంగల్‌లో ప్రవేశ పరీక్షలు జరుగుతాయి.

## 11. ఫీజుల వివరాలు

బి.ఎఫ్.ఎ. (నాలుగు సంవత్సరాల కోర్సు)

| | మొదటి సం. (2015-16 బ్యాచ్) రూ.లు | రెండవ సం. (2014-15 బ్యాచ్) రూ.లు | మూడవ సం. (2013-14 బ్యాచ్) రూ.లు | నాల్గవ సం. (2012-13 బ్యాచ్) రూ.లు |
|---|---|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- | -- | -- |
| ట్యూషను ఫీజు | 5,700.00 | 5,100.00 | 4,600.00 | 4,180.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- | -- | -- |
| మైగ్రేషన్ ఫీజు (ఇతర రాష్ట్రాల నుంచి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి మాత్రమే) | 200.00 | -- | -- | -- |
| **మొత్తం రూపాయలు:** | **6,400.00** | **5,100.00** | **4,600.00** | **4,180.00** |

ఎం.సి.జె. (రెండు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సు)

| | మొదటి సంవత్సరం (2015-16 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2014-15 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 4,000.00 | 3,600.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | -- |
| **మొత్తం రూపాయలు:** | **4,700.00** | **3,600.00** |

ఎం.ఎ. / ఎం.పి.ఎ. (రెండు సంవత్సరాల కోర్సు)

| | మొదటి సంవత్సరం (2015-16 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2014-15 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 3,200.00 | 2,900.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | -- |
| **మొత్తం రూపాయలు:** | **3,900.00** | **2,900.00** |

## పిహెచ్.డి.

| | పూర్తికాలిక<br>రూ.లు | అంశకాలిక<br>రూ.లు |
|---|---:|---:|
| ప్రవేశరుసుం | 200.00 | 200.00 |
| ట్యూషను ఫీజు | 6,600.00 | 8,100.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 1,000.00 | 1,000.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **8,000.00** | **9,500.00** |

**గమనిక :**

1. రెండవ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరానికి పూర్తికాలిక అభ్యర్థులు రూ. 6,000/-ల చొప్పున, అంశకాలిక అభ్యర్థులు రూ. 7,300/-ల చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించాలి.
2. i) విదేశీ విద్యార్థులకు మొదటి సంవత్సరానికి ఫీజు 800 అమెరికన్ డాలర్లు
   ii) రెండవ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరానికి ఫీజు 800 అమెరికన్ డాలర్లు.
3. పరిశోధనాంశం సవరణ లేదా సిద్ధాంత వ్యాసం శీర్షిక సవరణ ఫీజు రూ. 500/-

**పి.జి. డిప్లొమా కోర్సులు (ఒక సంవత్సరం)**

1. తెలుగు భాషా బోధన – భాషా శాస్త్రం
2. రంగస్థల కళలు
3. జ్యోతిర్వాస్తు – ఆధునిక నిర్మాణ శిల్పం
4. జ్యోతిర్వైద్యం
5. ట్రావెల్ అండ్ టూరిజం
6. ముహూర్త విజ్ఞానం
7. జానపద సంగీతం
8. జానపద నృత్యం
9. జానపద వాద్యం

| | రూ.లు |
|---|---:|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 3,500.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **3,900.00** |

**1.** సర్టిఫికెట్ - జ్యోతిషం
**2.** డిప్లొమా - మిమిక్రీ / యక్షగానం / బుర్రకథ / జ్యోతిషం / సాత్వికాభినయం } ఒక సంవత్సరం
**3.** కళాప్రవేశిక - కర్ణాటక సంగీతం / భక్తి సంగీతం

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 2,500.00 |
| **మొత్తం రూపాయలు:** | **2,700.00** |

1. డిప్లొమా – లలిత సంగీతం / పద్యనాటకం / హరికథ / కూచిపూడి నృత్యం / ఆంధ్రనాట్యం } రెండు సంవత్సరాలు
2. కళాప్రవేశిక – కూచిపూడి నృత్యం

| | మొదటి సంవత్సరం (2015-16 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2014-15 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 2,700.00 | 2400.00 |
| **మొత్తం రూపాయలు:** | **2,900.00** | **2,400.00** |

**1.** జానపద సంగీతం / జానపద నృత్యం / జానపద వాద్యం (**6** నెలల సర్టిఫికెట్ కోర్సులు) ఫీజు: రూ.**1200/-**లు
2. జానపద గిరిజన విజ్ఞాన పీఠం - పేరిణి నృత్య విశారద (రెండు సంవత్సరాలు) ఫీజు : రూ. **550/-**లు (సంవత్సరానికి)

## సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు

అ) పి.జి. డిప్లొమా ఇన్ కంప్యూటర్ ప్రోగ్రామింగ్ విత్ ఆస్ట్రాలజీ (రెండు సంవత్సరాలు)

| | మొదటి సంవత్సరం (2015-16 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2014-15 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 6,600.00 | 6,000.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | -- |
| **మొత్తం రూపాయలు:** | **7,000.00** | **6,000.00** |

**ఆ) పి.జి. డిప్లొమా ఇన్ ఫిల్మ్ డైరెక్షన్ (ఒక సంవత్సరం)**

| | రూ.లు |
|---|---:|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 25,000.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **25,400.00** |

**ఇ) సర్టిఫికెట్ – ఇంద్రజాలం (6 నెలలు)**

| | రూ.లు |
|---|---:|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 3,500.00 |
| **మొత్తం రూపాయలు:** | **3,700.00** |

**ఈ) ప్రాథమిక, ప్రవీణ – మనోధర్మ సంగీతం కోర్సులు (3 నెలలు)**

| | ప్రాథమిక – మనోధర్మ సంగీతం<br>రూ.లు | ప్రవీణ – మనోధర్మ సంగీతం<br>రూ.లు |
|---|---:|---:|
| ప్రవేశరుసుం | 200.00 | 200.00 |
| ట్యూషను ఫీజు | 3,000.00 | 5,000.00 |
| **మొత్తం రూపాయలు:** | **3,200.00** | **5,200.00** |

## ఆలస్య రుసుం

రెండు, మూడు, నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నిర్దేశించిన తేదీలోగా ట్యూషన్ ఫీజు మొత్తం ఒకే విడతలో చెల్లించాలి. చెల్లించలేనట్లయితే చెల్లించవలసిన చివరి తేదీ తర్వాత 15 రోజుల లోపల రూ.200/-ల ఆలస్య రుసుముతో ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల ప్రవేశం రద్దవుతుంది.

**గమనిక :**

1. విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్రలకు సంబంధించి విశ్వవిద్యాలయం ఏ విధమైన ఖర్చు భరించదు. ఆయా కోర్సుల పాఠ్యాంశాలలో భాగంగా విద్యార్థులు విజ్ఞాన యాత్రలకు వెళ్ళవలసి వచ్చినట్లయితే ఆ ఖర్చులను విద్యార్థులే స్వయంగా భరించుకోవలసి ఉంటుంది.
2. విద్యార్థి తన గుర్తింపు కార్డును పోగొట్టుకొన్నట్లయితే తగిన కారణాలను వివరిస్తూ డూప్లికేట్ గుర్తింపు కార్డు కోరుతూ అభ్యర్థన లేఖతో పాటు రూ. 50/-లకు 'రిజిస్ట్రార్' పేరు మీద తీసిన డి.డి.ని జతపరచి సంబంధిత శాఖాధిపతి సిఫారసుతో పీఠాధిపతికి సమర్పించి డూప్లికేటు కార్డు పొందవలసి ఉంటుంది.

# 12. హాజరు శాతం

విశ్వవిద్యాలయంలో పూర్తికాలిక (రెగ్యులర్) కోర్సుల్లో ప్రవేశించిన అభ్యర్థులు సెమిస్టరు పరీక్షలు రాయడానికి 75శాతం హాజరు విధిగా ఉండాలి. 75 శాతం కన్నా తక్కువ హాజరు ఉన్న అభ్యర్థులు సెమిస్టర్ / సంవత్సరాంత పరీక్షలకు హాజరు కావడానికి అర్హులు కారు. అనారోగ్యరీత్యా మెడికల్ సర్టిఫికెట్‌పై 10 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. ఇందుకోసం రూ. 500/-లకు (కండొనేషన్ ఫీజు) డి.డి. రూపేణా రిజిస్ట్రార్ పేర తీసి విశ్వవిద్యాలయానికి సమర్పించాలి.

# 13. ఉత్తీర్ణతా శ్రేణుల వివరాలు

**1. పి.జి. కోర్సులు :**

40 శాతం నుంచి 50 శాతం లోపల – సామాన్యశ్రేణి

50శాతం నుంచి 60 శాతం లోపల - ద్వితీయ శ్రేణిః

60 శాతం నుంచి 70 శాతం లోపల - ప్రథమ శ్రేణి

70 శాతం అంతకు పైన - విశిష్ట శ్రేణి

సెమిస్టరు పద్ధతిలో ప్రతి పేపరులో తప్పనిసరిగా 40 శాతం మార్కులు వచ్చిన వారు ఉత్తీర్ణులు.

**2. డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికెట్, కళా ప్రవేశిక కోర్సులు :**

35 శాతం నుంచి 50 శాతం లోపల – సామాన్యశ్రేణి

50 శాతం నుంచి 60 శాతం లోపల - ద్వితీయ శ్రేణి

60 శాతం నుంచి 70 శాతం లోపల - ప్రథమ శ్రేణి

70 శాతం అంతకు పైన - విశిష్ట శ్రేణి

# 14. నిలుపుదల (డిటెన్షన్)

బి.ఎఫ్.ఎ. మరియు పి.జి. కోర్సులలో మొదటి సెమిస్టర్‌లో నిబంధనల మేరకు అన్ని ఫీజులు చెల్లించి, తగిన హాజరు శాతం కలిగి, హాల్ టికెట్లు పొందిన విద్యార్థులెవరైనా అనివార్య కారణాల వల్ల పరీక్షకు హాజరు కానట్లయితే వారు రెండవ సెమిస్టర్ ప్రవేశానికి అర్హులు. అయితే ఆ సంవత్సరం రెండు సెమిస్టర్లలోని మొత్తం పేపర్లలో కనీసం సగం పేపర్లు ఉత్తీర్ణులైనవారు మాత్రమే రెండవ సంవత్సరంలోకి ప్రమోట్ కావడానికి అర్హులు. ఇదే పద్ధతి మూడు, నాలుగు సంవత్సరాలకు కూడా వర్తిస్తుంది. ఏ సంవత్సరంలోనైనా ఆ సంవత్సరంలోని మొత్తం పేపర్లలో సగం పేపర్లు ఉత్తీర్ణులు కాని విద్యార్థులు తదుపరి సంవత్సరానికి ప్రవేశార్హత కోల్పోతారు.

## 15. మెరుగుదల (ఇంప్రూవ్‌మెంట్)

విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సులకు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను ఆయా కోర్సుల రెట్టింపు కాలపరిమితిలోగా రాసుకోవడానికి అనుమతించడం జరుగుతుంది. అయితే ఏ సంవత్సరంలోనైనా లేదా సెమిస్టర్‌లోనైనా అన్ని పేపర్లు పాసైన వారు మాత్రమే ఆ తదుపరి వెంటనే జరిగే పరీక్షలలో ఇంప్రూవ్‌మెంట్ రాసుకోవచ్చు. ఆ పిమ్మట ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం వీలుపడదు.

## 16. వేధించడం (ర్యాగింగ్)

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్‌ను నిషేధించడమైంది. ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే అట్టి వారు శిక్షార్హులవుతారు. విద్యార్థులు కోర్సులో చేరినప్పుడు ర్యాగింగ్‌లో పాల్గొనబోమని హామీపత్రాన్ని ఇవ్వవలసి ఉంటుంది.

ర్యాగింగ్‌కు సంబంధించిన పలు విషయాలపై అవగాహనకోసం, అఫిడవిట్‌లు సమర్పించడంకోసం విద్యార్థులు జాతీయస్థాయిలోగల మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖవారి వెబ్‌సైటు www.antiragging.in లేదా www.amanmovement.org ను సంప్రదించవచ్చు. అలాగే ర్యాగింగ్‌కు సంబంధించి విద్యార్థులకు ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే విశ్వవిద్యాలయ స్థాయిలోగల కింది కమిటీలోని సభ్యులకు తెలియపరచవచ్చు.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఆచార్య కె. తోమాసయ్య | – అధ్యక్షులు | – | 23230641 Ext. 357 |
| 2. | ఆచార్య తలారి జయామనోహర్ | – సభ్యులు | – | 23230641 Ext. 341 |
| 3. | ఆచార్య ప్రీతి ఆర్ కుమార్ | – సభ్యులు | – | 23230641 Ext. 359 |
| 4. | ఆచార్య వి. సత్తిరెడ్డి | – సభ్యులు | – | 23230641 Ext. 369 |
| 5. | ఆచార్య కె. సంజీవరావు | – సభ్యులు | – | 23230641 Ext. 330 |
| 6. | డాక్టర్ జి.ఎస్. గేబ్రియేల్ | – సభ్యులు | – | 23230641 Ext. 352 |

## 17. పునఃప్రవేశం (రీ-అడ్మిషన్)

ప్రవేశం పొంది కోర్సు మధ్యలో ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ తీసుకునిగాని / తీసుకోకుండా గాని విశ్వవిద్యాలయం వదలి వెళ్ళిన వారు నిబంధనల మేరకు రెండవ / మూడవ / నాల్గవ సంవత్సరంలోకి అర్హత పొంది, కారణాంతరాల వల్ల కంటిన్యూ చేయనట్లయితే కోర్సు కాలపరిమితికి రెట్టింపు కాలపరిమితిలోగా కోర్సు పూర్తి చేసే విధంగా తిరిగి ప్రవేశం కల్పించవచ్చు. (టి.సి. తీసుకొని వెళ్ళినవారు అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, టి.సి. తీసుకోని వారు కేవలం ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది.) బి.ఎఫ్.ఎ. మరియు పి.జి. కోర్సులు చేసే

విద్యార్థులు ప్రథమ సంవత్సరం మధ్యలోనే డిస్‌కంటిన్యూ చేసినట్లయితే ఆ తదుపరి సంవత్సరంలో మాత్రమే, మరల ప్రవేశపరీక్ష లేకుండా ప్రవేశం పొందడానికి అర్హత ఉంటుంది. సంబంధిత ఫీజులు మొత్తం మరల చెల్లించవలసి ఉంటుంది. వారికి ఉపకార వేతనం పొందే అర్హత ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉంటుంది.

# 18. రిజర్వేషన్లు

మహిళలకు మొత్తం సీట్లలో 33 1/3 శాతం సీట్లు కేటాయించడమవుతుంది. ప్రతి క్యాటగిరీలోని మొత్తం సీట్లలో మహిళలకు ఈ కేటాయింపు వర్తిస్తుంది. ఎస్.సి., ఎస్.టి., బి.సి., వికలాంగులకు ఈ కింద తెలిపిన ప్రకారం సీట్లు కేటాయించడ మవుతుంది.

ఎస్.సి. – 15 శాతం

ఎస్.టి. – 6 శాతం

బి.సి. – 25 శాతం (గ్రూప్ – ఎ - 7 శాతం, గ్రూప్ – బి - 10 శాతం, గ్రూప్ – సి - 1 శాతం, గ్రూప్ – డి - 7 శాతం)

బి.సి. గ్రూప్ – ఇ (ముస్లింలు) - 4 శాతం (కోర్టు ఉత్తర్వులకు లోబడి)

వికలాంగులకు - 3 శాతం

# 19. అదనపు సీట్లు

విశ్వవిద్యాలయం నిర్వహించే బి.ఎఫ్.ఎ., ఎం.ఎ., ఎం.పి.ఎ., ఎం.సి.జె., పి.జి. డిప్లొమా కోర్సులలో నిర్దేశించిన సీట్లకు అదనంగా 2 సీట్లు ఈ కింద సూచించిన అభ్యర్థులకు యు.జి.సి., ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యతా క్రమంలో కేటాయించడమవుతుంది.

1. మాజీ సైనికుల పిల్లలకు, సైనికుల పిల్లలకు
2. స్పోర్ట్స్ / ఎన్.సి.సి./ ఎన్. ఎస్. ఎస్. సర్టిఫికెట్లు పొందిన వారికి.

పైన సూచించిన కోటాలో సీట్లు పొందగోరేవారు తాము ఏ కేటగిరిలో సీట్లు పొందగోరుతున్నారో దానికి సంబంధించిన పూర్తి వివరాలు దరఖాస్తులో సూచించి, అందుకు సంబంధించిన సర్టిఫికెట్ల నకలు ప్రతులు దరఖాస్తుకు జతపరచాలి.

**గమనిక :** APSCHE వారి లేఖ నం. APSCHE/UM-738/Committ.NI.Quota/Rajbhavan/2006, dt. 9.3.2006 ప్రకారం జాతీయ సమైక్యతా కోటా (National Integration Quota) కింద ఇతర రాష్ట్రాల విద్యార్థులకు విశ్వవిద్యాలయంలోని అన్ని రెగ్యులర్ కోర్సులలో 5 శాతం సీట్లు అదనంగా (Supernumerary Seats) కేటాయించడమవుతుంది. వీరు రెగ్యులర్ కోర్సు విద్యార్థులు చెల్లిస్తున్న రేట్ల ప్రకారం ఫీజులు చెల్లించాలి.

### ప్రవాసాంధ్రులకు సీట్ల కేటాయింపు

యు.జి. కోర్సుల్లో రాష్ట్రేతరాంధ్రులకు రెండు సీట్లు, విదేశాంధ్రులకు రెండు సీట్లు; పి.జి. కోర్సుల్లో రాష్ట్రేతరాంధ్రులకు నాలుగు సీట్లు, విదేశాంధ్రులకు నాలుగు సీట్లు సూపర్ న్యూమరరీ కోటా కింద కేటాయించబడతాయి.

అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ. 400/-ల చొప్పున, పి.జి. కోర్సుల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ. 500/-ల చొప్పున స్టయిఫండ్ చెల్లించడం జరుగుతుంది. విదేశాంధ్ర విద్యార్థుల ప్రవేశం విషయంలో ఆయా దేశాల ప్రభుత్వాలు స్పాన్సర్ చేయాల్సి ఉంటుంది.

# 20. ఉపకార వేతనాలు

విశ్వవిద్యాలయంలోని పూర్తికాలిక బి.ఎఫ్.ఎ./ఎం.ఎ./ఎం.పి.ఎ./ఎం.సి.జె./పిహెచ్.డి. కోర్సుల్లోని బి.సి., ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసే అవకాశం ఉంది.

1. ఎస్.సి., ఎస్.టి., అభ్యర్థులకు – (తల్లిదండ్రుల, సంరక్షకుల సంవత్సరాదాయం రూ. 2.00లక్షల లోపు, బి.సి.లకు రూ. 1,00,000/-ల లోపు) కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ప్రవేశ సమయంలో సమర్పించిన మీదట బి.ఎఫ్.ఎ./ఎం.ఎ/ఎం.పి.ఎ./ఎం.సి.జె./పిహెచ్.డి. కోర్సులలో ప్రవేశం పొందిన అభ్యర్థులకు – పూర్తి ట్యూషను ఫీజు, స్పెషల్ ఫీజుల్లో మినహాయింపు ఉంటుంది. సంబంధిత ధ్రువీకరణ పత్రాలు సమర్పించని వారు పూర్తి ఫీజు చెల్లించి (వాపసు చేయడం వీలుపడదు) ప్రవేశం పొందాలి. ఒకసారి చెల్లించిన ఫీజు ఎట్టి పరిస్థితుల్లోనూ వాపసు చేయడం వీలుపడదు. ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇ.బి.సి. విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకొన్నవారికి మాత్రమే ట్యూషన్ ఫీజు మంజూరయ్యే అవకాశం ఉంటుంది. అలా దరఖాస్తు చేసుకోని వారు ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది.

2. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇ.పి.పి. స్కాలర్‌షిప్ మంజూరు చేసినట్లయితే మొదటిసారి బి.ఎఫ్.ఎ/ఎం.ఎ./ఎం.పి.ఎ./బి.సి.జె./ఎం.సి.జె/ కోర్సులలో చేరే విద్యార్థులకు మాత్రమే ఇ.పి.పి. స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. ఇతర విశ్వవిద్యాలయాల్లో ఇదివరకే గ్రాడ్యుయేట్/ పి.జి. కోర్సులు పూర్తి చేసి మరలా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే అదే స్థాయి గ్రాడ్యుయేట్ / పి.జి. కోర్సులలో ప్రవేశించే విద్యార్థులకు ఇ.పి.పి. ఉపకార వేతనాలు మంజూరు చేయడం జరగదు. ఇతర కళాశాలల్లో గ్రాడ్యుయేట్ / పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు మధ్యలో వదిలేసి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో తత్సమాన కోర్సులో చేరిన విద్యార్థులు గతంలోని కోర్సులో వారు స్కాలర్‌షిప్ పొందలేదని సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ నుంచి సర్టిఫికెట్ పొంది, దానిని విశ్వవిద్యాలయానికి సమర్పించాలి. అలా సమర్పించని విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు కాదు.

3. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అభ్యర్థుల వయోపరిమితికి లోబడి స్కాలర్‌షిప్ మంజూరు చేయడం జరుగుతుంది.

**రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే ఫెలోషిప్‌లు:** పిహెచ్.డి. కోర్సుల్లోని బి.సి., ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు నిబంధనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ మంజూరు చేసే అవకాశం ఉంటుంది.

**యూనివర్సిటీ రీసెర్చి ఫెలోషిప్ (URF):** పిహెచ్.డి. అభ్యర్థులకు శాఖకు నలుగురి చొప్పున ప్రవేశ మౌఖిక పరీక్షలో 100 మార్కులకు వచ్చిన మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి నెలకు 2,500 రూపాయలు ఫెలోషిప్‌గానూ, సంవత్సరానికి 1500 రూపాయలు కంటింజెన్సీ గ్రాంటుగానూ విశ్వవిద్యాలయం నుంచి మంజూరయ్యే అవకాశం ఉంది. అయితే వారు మరే ఇతర స్కాలర్‌షిప్స్‌ను పొందకూడదు. కోర్సులో చేరిన తేదీ నుంచి 36 నెలల కాలానికి మాత్రమే విశ్వవిద్యాలయం ఫెలోషిప్స్ మంజూరు అవుతాయి.

# 21. విద్యార్థి వసతి గృహాలు (హాస్టళ్ళు)

విశ్వవిద్యాలయానికి హైదరాబాదు ప్రాంగణంలో హాస్టళ్ళు ఉన్నాయి. ఈ హాస్టళ్ళలో పరిమిత సంఖ్యలో మాత్రమే అభ్యర్థులకు వసతి కల్పించడం జరుగుతుంది. కోర్సులో ప్రవేశం పొందిన ప్రతి అభ్యర్థికి హాస్టల్ వసతి కల్పించడం వీలుపడదు. అంశకాలిక కోర్సులు / సాయంకాల కోర్సులు/ పేమెంట్ సీట్లలో చేరే విద్యార్థులకు, ఉద్యోగం చేస్తున్న విద్యార్థులకు, డిగ్రీ లేదా పి.జి. రెండవ కోర్సుగా చేస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఉపకార వేతనం గానీ, హాస్టల్ సౌకర్యం గానీ, బస్‌పాస్ సౌకర్యం గానీ ఉండదు.

ప్రతి విద్యాసంవత్సరం ఆరంభం నుంచి ఆ విద్యాసంవత్సరం వార్షిక పరీక్షలు అయిపోయేవరకు మాత్రమే హాస్టల్ వసతి ఉంటుంది. వార్షిక పరీక్షలు అయిపోయిన తరువాత తదుపరి విద్యాసంవత్సరం ఆరంభం తేదీ వరకు హాస్టల్ మూసి వేయడమవుతుంది. విద్యార్థులకు మంజూరయ్యే ఉపకార వేతనం కంటే మెస్‌బిల్లు అధికం అయినట్లయితే అదనంగా అయిన మెస్‌బిల్లును విద్యార్థులు చెల్లించవలసి ఉంటుంది. ఆయా నెలల్లో మెస్‌బిల్లు వివరాలు నోటీసు బోర్డులో ఉంచడమౌతుంది. వారు వారంలోపుగా బిల్లు చెల్లించవలసి ఉంటుంది. అలా చెల్లించని వారికి హాస్టలు సౌకర్యం రద్దుచేయడమౌతుంది. ప్రతి నెలా తరగతులకు 75శాతం కన్నా తక్కువ హాజరైన అభ్యర్థులకు హాస్టలు సౌకర్యం, ఉపకార వేతనాలు రద్దవుతాయి. గత సంవత్సరంలో స్కాలర్‌షిప్ ద్వారా మంజూరైన మొత్తం పోగా మిగిలిన బకాయిలు చెల్లించిన విద్యార్థులకు మాత్రమే తదుపరి సంవత్సరంలో హాస్టల్ వసతి కల్పించడమవు తుంది. పూర్తి బకాయిలు చెల్లించని విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్వవిద్యాలయం ఎటువంటి సర్టిఫికెట్‌లను జారీచేయదు.

**గమనిక**

1. 2015-16 విద్యాసంవత్సరం నుంచి డిగ్రీ, పి.జి. కోర్సులలో చేరే విద్యార్థులకు విశ్వవిద్యాలయం నూతన ప్రాంగణం బాచుపల్లిలోని హాస్టల్‌లో మాత్రమే వసతి కల్పించడమవుతుంది.

2. ఇంతకు ముందే డిగ్రీ లేదా పి.జి. కోర్సు చేసి మరలా తెలుగు విశ్వవిద్యాలయంలో డిగ్రీ లేదా పి.జి. కోర్సులలో చేరే విద్యార్థులకు ఏ విధమైన స్కాలర్‌షిప్ మంజూరయ్యే అవకాశం లేదు కాబట్టి హాస్టల్ వసతి ఉండదు.
3. ఏ సమయంలోనైనా హాస్టల్ నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడితే హాస్టలు మూసి వేసే హక్కు విశ్వవిద్యాలయానికి ఉంది. హాస్టల్‌లో నివసించే విద్యార్థులు నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణను పాటించవలసి ఉంటుంది. లేనట్లయితే అటువంటి వారిని హాస్టలు నుంచి తొలిగించే అధికారం విశ్వవిద్యాలయానికి ఉన్నది.
4. విశ్వవిద్యాలయం హాస్టల్స్, విశ్వవిద్యాలయం గోడలపై మరియు తలుపులపై విద్యార్థులు ఎటువంటి వాల్‌పోస్టర్లను అతికించరాదు. నోటీసు బోర్డులపై మాత్రమే అతికించవచ్చు. విద్యార్థులు హాస్టల్‌లో కిరోసిన్/గ్యాస్/ఎలక్ట్రికల్ స్టౌలను ఉపయోగించరాదు మరియు బయటి విద్యార్థులను రూముల లోనికి అనుమతించరాదు. ఇటువంటి వారికి హాస్టల్ వసతిని మరియు అడ్మిషన్‌ను రద్దుచేయడం జరుగుతుంది.
5. విద్యార్థులకు ఎలాంటి వైద్య ఖర్చులు విశ్వవిద్యాలయం చెల్లించదు.

# 22. విశ్వవిద్యాలయ గ్రంథాలయం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయం హైదరాబాదులోని తెలుగు భవనంలో ఉంది. అలాగే వరంగల్‌లో ప్రాంగణంలో కూడా గ్రంథాలయం ఉంది.

గ్రంథాలయ నిబంధనల మేరకు ఆయా కోర్సుల్లో చేరిన పరిశోధక విద్యార్థులకు 5 టికెట్లను, పి.జి. విద్యార్థులకు నాలుగు టికెట్లను, ఇతర విద్యార్థులకు మూడు టికెట్లను గ్రంథాలయం జారీచేస్తుంది. విద్యార్థుల కోర్సు పూర్తయి సిద్ధాంత గ్రంథం సమర్పిస్తున్నప్పుడు గానీ, గ్రంథాలయ ధరావత్తు వాపసు తీసుకోవాలనుకున్నప్పుడు గానీ తప్పనిసరిగా గ్రంథాలయం నుంచి నోడ్యూస్ సర్టిఫికెట్‌ను పొందాలి. గ్రంథాలయం నుంచి తీసుకున్న పుస్తకాలను గడువు తేదీ లోపల గ్రంథాలయానికి వాపసు చేయాలి లేదా గడువు పొడిగించుకోవాలి. గడువు తేదీ దాటితే గ్రంథాలయ నిబంధనల మేరకు అపరాధ రుసుము వసూలు చేయడమవుతుంది. అంశకాలిక అభ్యర్థులకు గ్రంథాలయ టిక్కెట్లు జారీచేయడం జరగదు. కాని వారు పరిశోధన విషయమై గ్రంథాలయాన్ని సందర్శించవచ్చు.

**పనివేళలు**

కేంద్ర గ్రంథాలయం ప్రతి రోజు ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు పనిచేస్తుంది. సెలవు రోజులలో (రెండవ శనివారం, ఆదివారం) ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు పనిచేస్తుంది.

**పఠన సామగ్రి**

తెలుగు భాష, సాహిత్యం, లలితకళలు, జ్యోతిషం, జర్నలిజం మొదలైన విషయాలపై గ్రంథాలయంలో విలువైన గ్రంథాలు ఉన్నాయి. అలాగే కృష్ణాపత్రిక, భారతి, కళ, నాట్యకళ వంటి పాత పత్రికలు, ఇతర ప్రత్యేక సంచికలు అపురూపమైన అనేక గ్రంథాలు పరిశోధకులకు ఎంతగానో ఉపయోగపడేవి లభ్యమవుతున్నాయి.

**ప్రత్యేక సంకలనాలు**

కేంద్ర గ్రంథాలయంలో 28 అరుదైన తాళ పత్ర గ్రంథాలుండడం విశేషం. వీటికి తోడుగా మెకంజీ కైఫీయత్తులు, బ్రౌన్ లేఖల సంపుటాలు గ్రంథాలయానికి ఉన్న అపూర్వ సంపదగా పేర్కొనవచ్చు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభిలేఖాగారం (ఆర్కీవ్స్) వారి సహకారంతో కృష్ణాపత్రికల మైక్రోఫిల్మ్‌ను, నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (న్యూఢిల్లీ) వారి నుంచి ఆంధ్రపత్రిక మైక్రోఫిల్మ్‌ను ( ఏప్రిల్ 1914 నుంచి డిసెంబర్, 1940 వరకు) సేకరించి భద్రపరచడం మరో విశేషం.

**అధునాతన సామగ్రి**

మైక్రోఫిల్మ్‌ను ఉపయోగించుకోవడానికి వీలుగా మైక్రోఫిల్మ్ రీడర్ సౌకర్యం ఉంది. అలాగే, చదువరులు తమకు అవసరమనిపించే పత్రాలను, నిర్ణీత రుసుం చెల్లించి, జిరాక్స్ చేయించుకునేందుకుగాను జిరాక్స్ యంత్రాన్ని సమకూర్చటమైంది.

**కంప్యూటరీకరణ**

కేంద్ర గ్రంథాలయాన్ని కంప్యూటరీకరణ చేయటానికి ఇన్‌ఫ్లిబ్‌నెట్ వారి సహాయంతో తొమ్మిది కంప్యూటర్లను సమకూర్చటం జరిగింది. అలాగే, ఇంటర్నెట్ సౌకర్యం కూడా ఉంది. ప్రస్తుతం గ్రంథాలయంలోని పుస్తకాలకు డేటాబేస్ తయారుచేయటం పూర్తయింది. భవిష్యత్తులో గ్రంథాలయ కార్యకలాపాలనన్నింటిని కంప్యూటర్ల ద్వారానే నిర్వహించడానికి ప్రయత్నం జరుగుతున్నది.

**గమనిక**

విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన విద్యార్థులు గ్రంథాలయం గురించి విపులంగా తెలుసుకోవడానికి 'పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గ్రంథాలయం – ఓ పరిచయం' అనే కరదీపికను గ్రంథాలయం నుంచి ఉచితంగా పొందవచ్చును.

# NOTES

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

లలితకళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004.

# POTTI SREERAMULU TELUGU UNIVERSITY

Lalitha Kalakshetram, Public Gardens, Hyderabad – 500 004.

**దరఖాస్తు నం.** **వెల : రూ. 350/-**
**Application No.** **Price : Rs. 350/-**

## దరఖాస్తు ఫారం :: 2015-16
## APPLICATION FORM :: 2015-16

---

1. కోర్సు పేరు, మాధ్యమం :
   Name of the Course, Medium
2. శాఖ / కేంద్రం :
   Department/ Centre
3. పీఠం :
   School
4. డి.డి. నెం.______________తేది:_____________ రూ._______ బ్యాంకు పేరు, బ్రాంచి_____________
   D.D.No.____________Date:__________ Rs. ________ Name of the Bank, Branch__________

---

Affix latest photograph with self attestation.
స్వీయ సంతకంతో కూడిన ఇటీవలి పాస్ పోర్టు సైజు ఫోటో అతికించాలి.

1. అభ్యర్థి పూర్తి పేరు :
   Name of the Candidate in full
2. ఎ) తల్లి పేరు :
   a) Mother's Name
   బి) తండ్రి / భర్త పేరు
   b) Father's / Husband's Name
3. లింగం : ☐ స్త్రీ ☐ పురుషుడు
   Gender ☐ Female ☐ Male
4. పుట్టిన తేది, వయస్సు :
   Date of Birth & Age
5. గుర్తింపు మచ్చలు : i) ______________________________________________
   Identification Marks ii)______________________________________________
6. ఉత్తర ప్రత్యుత్తరాలకు చిరునామా :
   Address for Correspondence
7. స్థిర చిరునామా :
   Permanent Address
8. ఫోను నెం./మొబైల్ నం. /ఇమెయిల్ ఐడి :
   Telephone No./Mobile No./e-mail ID
9. షెడ్యూల్డు కులం/ షెడ్యూల్డు తెగ/ వెనుకబడిన తరగతులకు చెందిన వారైతే గ్రూపు వివరాలు పేర్కొనాలి (కులధ్రువీకరణ పత్రాల నకలు జతపరచాలి) :
   Whether the candidate belongs to SC/ST/BC: If yes, give details with proof:

10. వికలాంగులు/ఎన్.సి.సి./ఎన్.ఎస్.ఎస్./ క్రీడలు/మాజీ సైనికోద్యోగులు అయితే వివరాలు పేర్కొనాలి. :
Whether the candidate belongs to P.H.C./ N.C.C./ N.S.S./ Sports/ Ex-servicemen: If yes give details

11. మాతృభాష :
Mother Tongue

12. జాతీయత :
Nationality

13. అభ్యర్థి ఈ విశ్వవిద్యాలయంలో ఏదైనా కోర్సు చదివారా? చదువుతున్నారా? వివరాలు తెలపాలి? : అవును / లేదు Yes/ No.
Whether the candidate is studying/has studied any course in this University. If yes, give details

| క్రమసంఖ్య Sl. No. | కోర్సు పేరు Name of the Course | రోల్ నెం. Roll No. | ఉత్తీర్ణత పొందిన సంవత్సరం, నెల Year, Month of Pass | మార్కుల శాతం Percentage of Marks |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

14. విద్యార్హతలు (ఎస్.ఎస్.సి. నుంచి)
Edicational Qualifications (From SSC onwards)

| క్రమ సంఖ్య Sl. No. | కోర్సు పేరు Name of the Course | కళాశాల, విశ్వవిద్యాలయం పేరు Name of the College/ University | ఉత్తీర్ణత పొందిన సంవత్సరం, నెల Year, Month of Pass | మాధ్యమం Medium | మార్కుల శాతం Percentage of Marks |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

15. పిహెచ్.డి. కోర్సుల్లో ప్రవేశం కోరే వారు పై వివరాలతో పాటు ఈ కింది వివరాలు పూర్తి చేయాలి:
If seeking admission into Ph.D. Course the following information should be given:

a. పరిశోధనాంశం :
Research Topic

b. పూర్తికాలిక / అంశకాలిక :
Regular / Part-time

c. పరిశోధనాంశం గురించి సంగ్రహంగా 2500 పదాలకు తక్కువ కాకుండా రాసిన మూడు ప్రతులు జతపరిచారా?
Whether three copies of synopsis on the proposed research topic in not less than 2500 words enclosed.

d. వ్యక్తిగతమైన ప్రచురణలు
Personal publications

e. నెట్ / స్లెట్ తత్సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులైనారా?
Whether passed NET/ SLET or any other equal exam?

f. ఉద్యోగస్థులైతే :
If employed

i. పనిచేస్తున్న సంస్థ పేరు :
Name of the Institution

ii. చిరునామా :
Address

iii. ప్రస్తుత హోదా :
Present Designation

iv. సర్వీసు వివరాలు :
Particulars of service

v. ఉద్యోగ స్వభావం :
Nature of Work

vi. పనిచేస్తున్న సంస్థ యాజమాన్యం నుంచి అంగీకార పత్రం తప్పక జతపరచాలి.
Acceptance from the Head of the Institution should be enclosed.

16. మీ అర్హతలు ధ్రువీకరించుకోవడానికి వీలుగా మీకు తెలిసిన ఇద్దరు వ్యక్తుల చిరునామాలు, ఫోన్ నెంబర్లతో సహా:

References: Addresses and Phone Numbers of two persons who are known to you and assess your academic activities have to be given.

1. ______________________________ 2.______________________________
______________________________ ______________________________
______________________________ ______________________________
______________________________ ______________________________

## అభ్యర్థి ప్రమాణపత్రం

## Declaration of the Student

పైన తెలిపిన విషయాలన్నీ వాస్తవమైనవని అంగీకరిస్తున్నాను. పై విషయాల్లో ఏదైనా తప్పుడు సమాచారం లేదా లోపాలు ఉన్నట్లయితే విశ్వవిద్యాలయం తీసుకునే ఎటువంటి క్రమశిక్షణా చర్యకైనా బద్ధుడనై ఉంటాను. విశ్వవిద్యాలయం ప్రాస్పెక్టస్ క్షుణ్ణంగా చదివిన తరువాత ఈ దరఖాస్తును పూర్తి చేశానని ధ్రువీకరిస్తున్నాను.

I do hereby solemnly and sincerely declare that the above particulars are true to the best of my knowledge and belief. In case of any defect or false information found in the above particulars at a later date, the University can take disciplinary action against me. I also declare that I have thoroughly gone through the prospectus of the University and I abide by the rules and regulations of the University from time to time.

తేది:
Date:
స్థలం: **అభ్యర్థి సంతకం**
Place: ***Signature of the Candidate***

---

**కార్యాలయ వినియోగార్థం**
**For Office use only**

నమోదు సంఖ్య
Registration No.

రిమార్కులు: ***కార్యాలయ ఉద్యోగి/అధికారి సంతకం***
Remarks *Signature of the Clerk/ Scrutiny Officer*

# నిబంధనలు – సూచనలు

## INSTRUCTIONS

1. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు, నిర్ణీత గడువులోగా (పోస్టల్ జాప్యంతో సహా) అందని దరఖాస్తులు పరిశీలించబడవు.

   Incomplete applications and applications which are not received within the stipulated time (including postal delay) will not be considered.

2. ఏ విద్యార్థి అయినా ఒకే కాలంలో రెండు రెగ్యులర్ కోర్సులు భిన్న సంస్థలనుంచి అయినా సరే చేయరాదు.

   Studying two regular courses, even from different institutes, at a time is not permitted.

3. ప్రవేశ సమాచారం కోసం సొంత చిరునామా గల రెండు కవర్లపై ప్రాస్పెక్టస్ లో సూచించిన విధంగా పోస్టల్ స్టాంపులు అంటించి పూర్తి చేసిన దరఖాస్తుకు జతపరచాలి.

   Two self-addressed stamped envelopes as mentioned in the prospectus should be enclosed with the application form.

4. దరఖాస్తుతోపాటు ఈ కింది సర్టిఫికెట్స్ నకళ్ళు, ఇతర పత్రాలు పూర్తి చేసిన దరఖాస్తుకు జతపరచాలి.

   Attested copies of the certificates and other documents, mentioned below, should be enclosed with the application form.

   i. బదిలీ సర్టిఫికెట్ (T.C)
   ii. ఎస్.ఎస్.సి.
   iii. ఇంటర్‌మీడియట్ సర్టిఫికెట్ (మార్కుల జాబితాతో)
   iv. డిగ్రీ సర్టిఫికెట్ (మార్కుల జాబితాలతో సహా)
   v. పి.జి. సర్టిఫికెట్స్ (మార్కుల జాబితాలతో సహా)
   vi. మైగ్రేషన్ సర్టిఫికెట్ (ఇతర విశ్వవిద్యాలయాల నుండి వచ్చే వారికి)
   vii. కుల ధ్రువీకరణ పత్రం (సంబంధిత అభ్యర్థులకు మాత్రమే)
   viii. ఆదాయ ధ్రువీకరణ పత్రం (2015 ఏప్రిల్ తర్వాత పొంది ఉండాలి)
   ix. గ్యాప్ సర్టిఫికెట్ (పి.జి. కోర్సులో చేరే అభ్యర్థులకు డిగ్రీ తర్వాత గ్యాప్ ఉన్నట్లయితే)
   x. గతంలో పొందిన స్కాలర్‌షిప్ వివరాలకు సంబంధించిన సర్టిఫికెట్
   xi. నో– అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఉద్యోగులకు)

5. దరఖాస్తు ఫారాన్ని అభ్యర్థి స్వంత దస్తూరితో నింపాలి.

   Candidate should fill the application form in his/her own hand writing.

అసలు/ Original

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

లలితకళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004.

**POTTI SREERAMULU TELUGU UNIVERSITY**

Lalitha Kalakshetram, Public Gardens, Hyderabad – 500 004.

**రాత / మౌఖిక పరీక్ష అనుమతి పత్రం**

**Hall Ticket for Written / Oral Test**

| వరుస సంఖ్య<br>Sl.No. | పీఠం<br>School | శాఖ / కేంద్రం<br>Department / Centre |
|---|---|---|
| | | |

i. అభ్యర్థి పూర్తి పేరు :
Name of the Candidate in full

ii. తండ్రి / తల్లి పేరు :
Father/Mother Name

iii. గుర్తింపు పుట్టుమచ్చలు :
Identification Marks
అ.
ఆ.

Affix latest photograph with self attestation.
స్వీయ సంతకంతో కూడిన ఇటీవలి పాస్ పోర్టు సైజు ఫోటో అతికించాలి.

అభ్యర్థి సంతకం
***Signature of the Candidate***

---

*కార్యాలయ వినియోగార్థం / For Office Use only*

*రాత పరీక్ష తేదీ / Written Test Date:*
*స్థలం / Place:*
*సమయం / Time :*

పీఠాధిపతి /కేంద్రాధిపతి /శాఖాధిపతి సంతకం
***Signature of the Dean/ Director/Head of the Department***

---

*నకలు/ Duplicate*

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

లలితకళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004.

**POTTI SREERAMULU TELUGU UNIVERSITY**

Lalitha Kalakshetram, Public Gardens, Hyderabad – 500 004.

**రాత / మౌఖిక పరీక్ష అనుమతి పత్రం**

**Hall Ticket for Written / Oral Test**

| వరుస సంఖ్య<br>Sl.No. | పీఠం<br>School | శాఖ / కేంద్రం<br>Department / Centre |
|---|---|---|
| | | |

i. అభ్యర్థి పూర్తి పేరు :
Name of the Candidate in full

ii. తండ్రి / తల్లి పేరు :
Father/Mother Name

iii. గుర్తింపు పుట్టుమచ్చలు :
Identification Marks
అ.
ఆ.

Affix latest photograph with self attestation.
స్వీయ సంతకంతో కూడిన ఇటీవలి పాస్ పోర్టు సైజు ఫోటో అతికించాలి.

అభ్యర్థి సంతకం
***Signature of the Candidate***

---

*కార్యాలయ వినియోగార్థం / For Office Use only*

*రాత పరీక్ష తేదీ / Written Test Datet:*
*స్థలం / Place:*
*సమయం / Time :*

పీఠాధిపతి /కేంద్రాధిపతి /శాఖాధిపతి సంతకం
***Signature of the Dean/ Director/Head of the Department***

## సూచనలు :: INSTRUCTIONS

1. పరీక్షలు మొదలు కావడానికి 10 నిముషాల ముందే అభ్యర్థులు పరీక్ష హాలులో తమకు కేటాయించిన సీట్లలో ఉండాలి. పరీక్ష మొదలైన తరువాత పరీక్ష హాల్లోకి అనుమతించడం వీలుపడదు.

   Candidates should occupy their seats at least 10 minutes before the commencement of the exam. Candidate will not be allowed to the Exam Hall after the commencement of the Exam.
2. పరీక్షలు బ్లూ లేదా బ్లాక్ ఇంక్ / బాల్ పెన్నులతో మాత్రమే రాయాలి.

   The examination should be written with the Blue or Black Ink/ Ball pens only.
3. పరీక్ష ముగియడానికి అరగంట ముందు వరకు అభ్యర్థులు బయటకు వెళ్ళడానికి అనుమతించడం వీలుపడదు.

   The candidate will not be allowed to leave the examination hall until the last half an hour of the examination.
4. పరీక్ష హాలులోకి ఎలాంటి పుస్తకాలు, కాగితాలు, సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదు.

   Carrying books, papers, cell phones, calculators, electronic equipment to the examination hall is prohibited.
5. అభ్యర్థులు పరీక్ష హాల్ టికెట్ విధిగా వెంట తెచ్చుకోవాలి.

   Candidate should carry the Halltickets along with them.
6. పై నిబంధనలు ఉల్లంఘించిన అభ్యర్థులు పరీక్ష హాలు నుంచి బహిష్కరించబడతారు.

   Candidate violating any of the above instructions will be sent out from examination hall.


## సూచనలు :: INSTRUCTIONS

1. పరీక్షలు మొదలు కావడానికి 10 నిముషాల ముందే అభ్యర్థులు పరీక్ష హాలులో తమకు కేటాయించిన సీట్లలో ఉండాలి. పరీక్ష మొదలైన తరువాత పరీక్ష హాల్లోకి అనుమతించడం వీలుపడదు.

   Candidates should occupy their seats at least 10 minutes before the commencement of the exam. Candidate will not be allowed to the Exam Hall after the commencement of the Exam.
2. పరీక్షలు బ్లూ లేదా బ్లాక్ ఇంక్ / బాల్ పెన్నులతో మాత్రమే రాయాలి.

   The examination should be written with the Blue or Black Ink/ Ball pens only.
3. పరీక్ష ముగియడానికి అరగంట ముందు వరకు అభ్యర్థులు బయటకు వెళ్ళడానికి అనుమతించడం వీలుపడదు.

   The candidate will not be allowed to leave the examination hall until the last half an hour of the examination.
4. పరీక్ష హాలులోకి ఎలాంటి పుస్తకాలు, కాగితాలు, సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదు.

   Carrying books, papers, cell phones, calculators, electronic equipment to the examination hall is prohibited.
5. అభ్యర్థులు పరీక్ష హాల్ టికెట్ విధిగా వెంట తెచ్చుకోవాలి.

   Candidate should carry the Halltickets along with them.
6. పై నిబంధనలు ఉల్లంఘించిన అభ్యర్థులు పరీక్ష హాలు నుంచి బహిష్కరించబడతారు.

   Candidate violating any of the above instructions will be sent out from examination hall.

## NOTES

# NOTES